నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com



ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తన జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహ, గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ రాకేష్ కుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్ ముదిరాజ్ ,దీన్ దయాల్ రెడ్డి, తదితర నాయకులు నవతెలంగాణ -ముషీరాబాద్



శ్యామ్ బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేందర్ ధాత్రిక్ బాబ్జి తదితరులు నవతెలంగాణ-అంబర్‌పేట

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



సుల్తాన్‌బజార్‌లో.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణ, రాధా వేషధారణలో చిన్నారులు...



సైనిక్‌పూరి బచ్‌పన్ స్కూల్‌లో శ్రీకృష్ణ, రాధా వేషధారణలో సోహన్ కార్తీక్

శ్రీకృష్ణ జాన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించి ప్రత్యేక పూజాలు చేశారు. విద్యార్థులు కృష్ణుని, గోపికల వేషధారణలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు.



శ్రీకృష్ణ, రాధా వేషధారణలో చిన్నారులు..



యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ భవనంలో జెండా వందనం
నవతెలంగాణ -సుల్తాన్ బజార్



కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు
నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేటలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న చిన్నారి

మోహన్‌రావు మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

- సీపీఐ(ఎం) నేత పి.నాగేశ్వర్..
- పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించిన సీపీఐ(ఎం) శ్రేణులు..





నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎర్ర జెండా పట్టి తుదిశ్వాస వరకు పోరాడిన జియాగుడ సీపీఐ(ఎం) నాయకుడు కామ్రేడ్ పి.మోహన్ రావు అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా నేత పి.నాగేశ్వర్ పేర్కొన్నారు. నేటి సాయంత్రం అనారోగ్యంతో ఆయన మరణించిన విషయం తెలియగానే సహచర కార్యకర్తలతో కలిసి వచ్చి మోహన్‌రావు గృహానికి చేరుకొని ఆయన పార్థివదేహంపై పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జియాగుడ కమేళ పరిరక్షణ ఉద్యమంలో, పేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇప్పించడంలో ఒక రూపాయికే నల్ల కనెక్షన్లు ఇప్పించడం, ఫించన్లు రానివారికి అధికారుల వెంటపడి ఇప్పించే తది తర అనేక కార్యాక్రమాలు చేశారని గుర్తు చేశారు. పేద ప్రజలు ఎక్కడ ఆపదలో ఉన్న వెంటనే స్పందించే తత్వమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు మరింత పట్టుదలతో ప్రజా ఉద్యమాలు చేయడమే ఆయనకు అర్పించే నివాళి అని కార్యకర్తలకు ఉద్బోధించారు. ఆయనకు భార్య అంజమ్మ, కొడుకులు శ్రీనివాస్, వాసుదేవ్, కూతురు నిర్మల, అల్లుడు నవీన్ ఉన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి ప్రకటించి అంతక్రి యల్లో పాల్గొన్నారు. ఆయనకు జోహార్లు అర్పించిన వారిలో స్థానిక,నాయకులు, కార్యకర్తలు చుక్క.నరసింహ, శశికళ, డి.సాంబయ్య, జి.రాములు, జే. యాదయ్య, కే.కేశవ్, ఎం.మల్లేష్, ఏ.రాజుబాయి, బాల రంగయ్య రవి, శ్రీను, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన భూములను దక్కించుకోవడానికి పోరాటం చేయాలి

- తెలంగాణ భూ రక్షణ సమితి సమావేశంలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో అన్యాక్రాంతమైన దళితులు బలహీన వర్గాల భూములను దక్కించుకోవడానికి పోరాటం చేయాలని తెలంగాణ జన సమితి హైదరాబాద్ నగర అధ్యక్షులు ఎం. నరసయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ భూ రక్షణ సమితి డీటీఎఫ్, తెలంగాణ అంబేద్కర్ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎం. నరసయ్య మాట్లాడుతూ తినడానికి తిండి అవసరం అని పేదవారికి ఇందిరాగాంధీ హయంలో భూములు ఇచ్చారన్నారు. అసైన్ భూములకు హక్కులు కల్పిస్తూ పట్టాల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా అమలు చేయడానికి అధ్యయన కమిటీ వేయాలని కోరారు. ధరణి ఒక దరిద్రమైన పథకం, చట్టం దీనివల్ల అనేకమంది నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వందల, వేల ఎకరాల భూములను దొరలకు తిరిగి అప్పచెప్పడానికి ధరణి ప్రారంభించారని ఆయన తెలిపారు. పేదలు కౌలు చేస్తున్న భూములకు ఇతరుల పేరు మీద పట్టాలిచ్చారని ఆయన విమర్శించారు. భూ సమస్యలను పరిష్కరించడానికి కార్యచరణ రూపొందించాలన్నారు. ధరణిలో మార్పు చేయడానికి ఆర్ఓఆర్ చట్టాన్ని అధ్యయనం చేయాలన్నారు .ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం మాట్లాడుతూ.. ఇల్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు అందజేయాలని కోరారు. పోడు భూములకు పట్టాలిచ్చి బలహీన వర్గాలను ఆదుకోవాలని కోరారు. తెలంగాణ భూ రక్షణ సమితి అధ్యక్షులు బుగ్గ మైసయ్య అధ్యక్షున జరిగిన ఈ కార్యక్రమానికి పీపుల్స్ మోనిటరింగ్ కమిటీ కన్వీనర్ శివలింగం, ఇటికాల లింగం వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హైడ్రాకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి వీవీ.రవీంద్రనాథ్ నాయుడు



నవతెలంగాణ-ముషీరాబాద్

జంట నగరాలలోని చెరువులను, నాలాలను పరిరక్షించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా సంస్థకు అందరూ మద్దతు ఇవ్వాలని టీపీసీసీ రాష్ట్ర కార్మిక విభాగం కార్యదర్శి వీవీ. రవీంద్రనాథ్ నాయుడు కోరారు. హైడ్రా సంస్థ చేపడుతున్న అక్రమ కూల్చివేతలను అడ్డుకునేందుకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ప్రయత్నించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు. సోమవారం ఆర్టీసి క్రాస్ రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జంట నగరాలలోని ప్రజలకు గతంలో తాగునీటిని అందించిన చెరువులను పునరుద్ధరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జంట నగరాలలో అనేక చెరువుల స్థలాలు, నాలాల స్థలాలు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేసి లేఅవుట్లు ఏర్పాటు చేసి వాటిని అమ్ముకొని కోట్ల రూపాయలు ఆర్జించారని తెలిపారు. హైడ్రా చట్టపరంగా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తుంటే బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆయన ప్రశ్నించారు. చెరువులలోని ఎఫ్‌టీఎల్ బఫర్‌జోన్ల స్థలాలను కాపాడకపోతే భవిష్యత్తులో అనేక పర్యావరణ సమస్యలు తలెత్తుతాయన్నారు. నాలాలు, వాటి పరిసర ప్రాంతాలను కబ్జా చేసి నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూడా తొలగించి వర్షాకాలంలో నీటిముంపు సమస్యలు లేకుండా చూడాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. సీఎం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి హైడ్రాకు మద్దతుగా తాము నిలబడతామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డిహెచ్ ఉమేష్, సి.వి రఘునందన్ రావు, జి రాజ్ కుమార్, సి సత్యనారాయణ, సుశీల్ గాంధీ, పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'కబ్జాకు గురైన ప్రభుత్వ అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలి'

- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్ర పరిధి నలుమూలల కబ్జాకు గురైన ప్రభుత్వ అసైన్డ్ భూములన్నింటిని హైడ్రా ద్వారా తిరిగి స్వాధీనం చేసుకోవాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నారాయణగూడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో తీసుకొచ్చిన కార్యక్రమం బాగుందని, దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపజేయాలని ఆయన కోరారు. పేద ప్రజలు, అమాయకుల నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రాజకీయ నాయకులు వ్యవసాయ భూములను బలవంతంగా లాక్కొని ఫామ్ హౌస్, పెద్ద పెద్ద వెంచర్లు, అపార్ట్మెంట్స్ అక్రమంగా కడుతున్నారని ఆరోపించారు. ఎఫ్‌టీఎల్ చెరువుకుంటల్లోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, ముఖ్యంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్, గగన్ పాడ్, శంషాబాద్, లక్ష్మిగూడ, బాలాపూర్ మండల పరిధిలో గల జిల్లపల్లి, కురుమగూడ, మల్లాపూర్, మీర్ పేట్ తదితర ప్రాంతాల్లో గత 15 ఏండ్ల నుండి ప్రభుత్వ భూములు అక్రమానికి గురవుతున్నాయని, ఇక్కడి భూములను ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు రెవెన్యూ అధికారులు ఈ భూములను కబ్జా చేసి ఆక్రమించుకున్నారని ఆరోపించారు. గ్రామ, మండల, జిల్లాల వారీగా ఎమ్మార్వోలతో సర్వే చేపడితే ఆ భూములన్ని బయటపడతాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఏ పేరుతో పేద రైతుల భూములను బలవంతంగా లాక్కొని, ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించారని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గంధం లక్ష్మీ నారాయణ, గోవింద్ నాయక్, భానుప్రసాద్, జి.కృష్ణ, జహంగీర్, మహిళా విభాగం నాయకులు ఆర్.ఝాన్సీ, బి.సుజాత, పి.సంధ్యారాణి, వి.నాగేంద్రమ్మ, జి.అఖిల తదితరులు పాల్గొన్నారు.

ఎడ్ల సుధాకర్ రెడ్డిపై విమర్శలు మానుకోవాలి

- బీఆర్ఎస్‌వీ అంబర్‌పేట నియోజకవర్గ అధ్యక్షుడు జేడీ రాహుల్



నవతెలంగాణ-అంబర్‌పేట

దొంగలు దొంగ అని అర్చినట్టుగా కాంగ్రెస్ నాయ కుల పరిస్థితి అంబర్‌పేట నియోజకవర్గంలో తయారైయిందని ఎడ్ల సుధాకర్ రెడ్డి తన దగ్గర ఉన్న ఆధారాలతో సహా హైడ్రాకు ఇస్తే అంబర్‌పేట నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు ఎందుకు ఉలికి పడుతున్నారో అర్థం కావడం లేదని బీఆర్ఎస్‌వీ అంబర్‌పేట నియోజకవర్గ ప్రెసిడెంట్ జెడి రాహుల్ అన్నారు. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు తోలుపునూరి కృష్ణ గౌడ్ సుధాకర్ రెడ్డి వెంట ఉంటూ కార్పొరేటర్ టికెట్ కోసం ప్రయత్న చేశారు. సుధాకర్ రెడ్డి వెన్నంటి ఉన్నప్పుడు ఇదే హనుమంత రావుపై అవాక్కులు చివాకులు పేల్చిన కృష్ణ గౌడ్ ఇప్పుడు హనుమంతరావు చెంతకు చేరి హనుమంతరావు ప్రశంసల కోసం ఎడ్ల సుధాకర్ రెడ్డినీ విమర్శించడం సరికాదని ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఇంకోసారి ఎడ్ల సుధాకర్ రెడ్డిపై ఎలాంటి వ్యాఖ్యలు చేసిన సహించేది లేదన్నారు.


పూర్వవిద్యార్థుల ఆర్థిక సాయం



నవతెలంగాణ-ముషీరాబాద్

కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఆదిత్య శర్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2002-03 సంవత్సరానికి చెందిన స్నేహితులు రూ. 16500లు ఆదిత్య శర్మ బంధువులకు అందజేశారు. స్నేహితునితో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఆంజనేయులు, శివలింగచారి, మనోహర్, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'తెలంగాణ పీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టీఐ రాష్ట్ర సంయుక్త కన్వీనర్‌గా ఆత్మకూర్ యశ్వంత్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

తెలంగాణ పీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర సంయుక్త కన్వీనర్‌గా ఆత్మకూర్ యశ్వంత్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ తనపై నమ్మకాన్ని ఉంచిన ఏఐసీసీ అధినేత సోనియాగాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సీఎం ఎ.రేవంత్ రెడ్డి, టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై వారి కున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలో పేతానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయ సేవలో పూర్తి సహాయ సహకారాలు అంది స్తానని చెప్పారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి పార్టీ పటిష్టతకు పాటు పడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.

సనాతన ధర్మానికి ప్రతీకలు భారతీయ నృత్యాలు



నవతెలంగాణ-ముషీరాబాద్

సనాతన ధర్మానికి ప్రతీకలు భారతీయ నృత్యాలు అని విశ్రాంత న్యాయ మూర్తి బూర్గుల మధు సూదన్ అన్నారు. సోమవారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మహతి ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 'శ్రీకృష్ణాష్టమి' సందర్భంగా బృందావన చంద్రోదయం- శ్రీకృష్ణునికి సంగీత, నృత్య నీరాజనం' కార్యక్రమం, 'కళామంజరి' ఆవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లో నిర్వాహక సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జ .వి.రాజేష్, ఎం. ధనరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సంగీత నాట్యాచార్యులు నారాయణ పూర్ణిమ శర్మ, పసుమర్తి నర్సింహా ప్రణవ్, అంజలి, ఉదయశ్రీ, కానుకుంట్ల సౌందర్య, ఎ.శ్రీవాణి, కె. సౌజన్య బొబ్బిలి శివాని, లింగాల నర్సింగరావులకు పురస్కారాలను అందించి గౌరవించారు. విశిష్ట అతిథిగా ప్రముఖ కూచిపూడి నాట్యగురువు డాక్టర్ సజని వల్లభనేని తదితరులు పాల్గొన్నారు. చిన్నారులు ముందుగా స్వాగతం సుస్వాగతం గీతంలో నృత్య కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం 'ముద్దుగారే యశోద', 'అలకయే శ్రీ', 'పుష్పాంజలి', 'అదివో అల్లదివో కీర్తనలపై నృత్య ప్రదర్శనలు నిర్వహించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు.

యువత క్రీడల వైపు దృష్టి సాధించాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు



నవతెలంగాణ-అంబర్‌పేట

యువత చెడు వ్యసనాల వైపు అలవాటు పడకుండా ఉండాలంటే యువతను క్రీడల వైపు ఆకర్షింపజేయాలని దానికి అనుగుణంగా క్రీడ మైదానాలు, క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నట్లు మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం హైదరాబాద్ నగరాన్ని కేవలం సైబర్ సిటీ మాత్రమే కాకుండా స్పోర్ట్స్ సిటీగా డెవలప్ చేస్తామని ప్రకటించడం చాలా హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు హనుమంతరావు తెలిపారు. సోమవారం అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్ స్విమ్మింగ్ పూల్‌ను రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మెన్ శివసేన రెడ్డి అంబర్‌పేట కాంగ్రెస్ ఇన్‌చార్జి రోహన్ రెడ్డితో కలిసి మున్సిపల్ క్రీడా మైదానాన్ని వి హనుమంతరావు పరిశీలించారు. మరి చెన్నారెడ్డి హయంలో ఈ మున్సిపల్ క్రీడా మైదానం కోసం ఎన్నో పోరాటాలు చేసి అన్ని హంగులతో ఒక పూర్తిస్థాయి మైదానాన్ని ఏర్పాటు చేసుకున్నామని కానీ గత ప్రభుత్వ హయాంలో క్రీడలను క్రీడాకారులను ఏమాత్రం పట్టించుకోకపోవడంతో క్రీడ మైదానాలన్నీ దెబ్బతిన్నాయన్నారు. అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో ఇంటర్నేషనల్ స్థాయి స్విమ్మింగ్ పోటీలను నిర్వహించదగ్గ విధంగా రెండు పెద్ద ఒకటి చిన్న స్థాయి స్విమ్మింగ్ పూల్స్‌ను ఏర్పాటు చేశామని ఇప్పుడు అధ్వాన్న దశలో ఉన్నాయని వాటిని పునరుద్ధరించి రాబోవు రోజుల్లో జాతీయస్థాయి క్రీడలు నిర్వహించే విధంగా మెరుగు పరచాలని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మెన్ శివసేనారెడ్డిని విజ్ఞప్తి చేశారు. అవసరమైన కొంత క్రీడా సామాగ్రిని ఏర్పాటు చేసి త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ క్రీడా మైదానాన్ని డెవలప్‌చేస్తామని శివసేన రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట ప్లేగ్రౌండ్ అధ్యక్షులు పం జాల జ్ఞానేశ్వర్ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, పుల్లనారాయణ స్వామి, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, సద్గురు, శంకర్ గౌడ్, గడ్డం శ్రీధర్, అరవింద్, రజినీ కాంత్, వెంకట్ గౌడ్ , కోటంఅనిల్ ,ఆర్ సుధాకర్ ,సందీప్, సునీల ,రాజ్ కిరణ్ ,మహేందర్ ,కోట్ల కిరణ ,తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ స్వామి ముదిరాజ్ సేవలు మరువలేనివి



- చింతల శ్రీనివాస్ ముదిరాజు

నవతెలంగాణ-అంబర్‌పేట

మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ ఆశయాల కనుగుణంగా ముదిరాజులు ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని అంబర్‌పేట ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం అంబర్‌పేటలోని ఫోర్త్ ఫిల్లర్ న్యూస్ కార్యాలయంలో మాజీ మేయర్ స్వర్గీయ కృష్ణ స్వామి ముదిరాజ్ ఒక 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు తూర్పు రామచందర్ ముదిరాజ్, చింతల శ్రీనివాస్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్, పుట్టి యువ ప్రవీణ్ ముదిరాజ్, గుండాల గౌతం ముదిరాజ్, బేగంపేట సతీష్ కుమార్ ముదిరాజ్, సన్నీ ముదిరాజ్, నందు ముదిరాజ్ తదితరులు పాల్గొని కృష్ణ స్వామి ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ హైదరాబాద్ నగరానికి తొలి మేయర్‌గా సేవలు అందించారని పేర్కొన్నారు. ఆయన ముదిరాజ్ సమాజానికి ఎంతో ప్రేరణగా నిలిచారని తెలిపారు. కొన్నాళ్ళు అప్పటి హైదరాబాదు రాజ్య ప్రధానమంత్రి మహారాజ్ క్రిషన్ ప్రసాద్ వద్ద కృష్ణ స్వామి ముదిరాజ్ ఆంతరంగిక కార్యదర్శిగా పని చేశారని వారు గుర్తు చేశారు. కృష్ణ స్వామి ముదిరాజ్ పేద ప్రజల కోసం, ముదిరాజ్ కులస్తుల కోసం ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులాన్ని బీసీ డి గ్రూపు నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

కాంగ్రెస్ ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంట నే అమలు చేయాలని సిటీ మోటర్ క్యాబ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహమూద్ హుస్సేన్ మక్కి అన్నారు. సోమవారం బండ్లగూడలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేయడంతో ఆటోలు, టాక్సీలకు గిరాకీ లేక కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు ఆటో క్యాబ్, లారీ డ్రైవర్లకు పది లక్షల బీమా, కుటుంబ సభ్యులకు ఐదు లక్షలు, వారి పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నారని, ప్రభుత్వం కూడా అదే తరహా అందించాలన్నారు. ఏపీలో లారీలకు ట్యాక్సీలకు గ్రీన్ టాక్స్ రద్దు చేసినట్లు ఇక్కడ కూడా రద్దు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ డ్రైవర్‌కి ఇచ్చిన హామీ వెంటనే అమలు చేసి ఆటో ట్యాక్సీ, లారీ, డ్రైవర్లను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రవాణా శాఖ కార్యాలయలలో అవినీతి పెరిగిపోయిందని డ్రైవర్‌ల సంపాదనలో 20 శాతం రవాణా శాఖ అధికారులు అందిన కాడికి దండుకుంటున్నారన్నారు. ప్రభుత్వం రవాణా శాఖ కార్యాలయాలలో అవినీతి జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో డ్రైవర్‌లతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

భారీగా పోటెత్తిన భక్తజనం.. గంటల తరబడి ట్రాఫిక్ జామ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

సోమవారం కృష్ణాష్టమి వేడుకలనూ పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని బంజారాహిల్స్‌లో అత్యధికంగా ఉన్న ఆలయాలలో భక్తులు భారీ సంఖ్యలో రావడంతో రాహదారులన్నీ ట్రాఫిక్ మాయమయ్యాయి. జూబ్లీహిల్స్ మినీ టీటీడీ, బంజారాహిల్స్ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకారణలతో గత రెండు రోజుల నుండి కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రోడ్ నెంబర్ 12 లోని పూరి జగన్నాథ్ ఆలయంలో సైతం ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇలా రెండు మూడు కిలోమీటర్ల వ్యవధిలోనే అతిపెద్ద ఆలయాలు ఉండడంతో వారాంతరపు సెలవులు కావడంతో ఉదయం కంటే సాయంత్రం వేళ భారీ సంఖ్యలో భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ట్రాఫిక్ పోలీసులతో పాటు లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక చొరవ తీసుకొని కృష్ణాష్టమి వేడుకలను సజావుగా జరిగేలా చూశారు. హరే రామ హరే కృష్ణ వారి ఆధ్వర్యంలో అన్నదానాలు తీర్థ ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేశారు.

నిమ్స్ ఆస్పత్రిలో నిఘా నేత్రాలు పనిచేయాల్సిందే

- పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ బి.శోభన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ ఆసుత్రి ప్రధాన రహదారులతో పాటు ఆస్పత్రిలోని చీకటి ప్రాంతాలలో సైతం నిఘా నేత్రాలు పటిష్టంగా పనిచేసేలా ఆస్పత్రి సహకారం తీసుకొని సెక్యూరిటీ సిబ్బంది చేస్తున్న విధుల పట్ల ప్రత్యేక నిఘా ఉంచాలని సోమవారం పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పరిశీలనకు వచ్చిన ఎస్ఐలు, నిమ్స్ సెక్యూరిటీ సిబ్బందికి తదితరులకు ఆయన సూచించారు. ఆస్పత్రి ఆవరణలో జీహెచ్ఎంసీ ఫారెస్ట్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిల ఉన్న చెట్టు కొమ్మలను నరికివేసి ప్రధాన రహదారుల్లో రాకపోకలు ఎవరు వెళ్తున్నారో ఎవరు వస్తున్నారో పూర్తిగా కనబడేలా సహాయక చర్యలు చేపట్టారు. ఇలా చేయడానికి ప్రధాన కారణం ఇటీవలే ఓ రోగి ఆస్పత్రి నుండి వెళ్లి సుమారు నాలుగు రోజుల తర్వాత లభించారు. రోగి అటెండర్ సైతం ఆస్పత్రి నుండి వెళ్లిపోయి మరసటి రోజు మధ్యాహ్నం అంటే ఈ నెల 24న తప్పిపోతే దొరికారు. వరుస కథనాలు చోటు చేసుకోవడంతో ఇన్‌స్పెక్టర్ రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించాలని సెక్యూరిటీ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల పట్ల ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని నిమ్స్ ఆస్పత్రిలో పనిచేస్తున్న అవుట్ పోస్ట్ సిబ్బందికి ఆదేశించారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



రెయిన్‌బో పాఠశాలలో..



శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని యాదవులు నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గణేష్ బోయిన్‌పల్లి ఆదర్శ సంఘం సభ్యులు సన్మానించారు. నవతెలంగాణ-కంటోన్మెంట్

'శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు కృష్ణుని, గోపికలు వేషధారణలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు.'





బేగంపేటలో.. వేషాదారణలో కొరంటి శ్రియాన్స్





కంటోన్మెంట్.. బోయిన్‌పల్లి యాదవ సంఘంలో చిన్నారుల వేషాదారణ



బంజారాహిల్స్..
శ్రీ కృష్ణుని పూజాలో పాల్గొన్న
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి.

హస్త కళా సంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

- క్లాసిక్ మిస్సెస్ ఇండియా రత్న మెహర

నవతెలంగాణ-బంజారాహిల్స్



హస్త కళా సంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని క్లాసిక్ మిసెస్ ఇండియా రత్న మెహర అన్నారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని కళింగ కల్చరల్ సెంటర్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్‌లూమ్ ఎక్స్‌పోనూ మిసెస్ రత్న మెహెరా, టాలీవుడ్ అప్‌కమింగ్ నటి సహృదా ఫ్రూటీతో పాటు నిర్వాహకులు సోమ్‌నాథ్ బౌమిక్, అభిజిత్సాతో కలిసి ఎక్స్‌పోను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హస్తకళ సాంస్కృతిక వారసత్వన్నీ కాపాడుకోవాలని ఈ ఎక్స్‌పో దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికులతో పాటు డిజైనర్లు చేనేత ఔత్సాహికులను ఒకచోట చేర్చి చేనేత నేత యొక్క గొప్ప సంప్రదాయాలను జరుపుకోవడానికి వేదికగా ఉంటుందనీ వారు తెలిపారు. మేము కేవలం చేతితో నేసిన వస్త్రాల అందాన్ని ఆరాధించడానికి మాత్రమే కాకుండా, వారి అంకితభావం కళాత్మకత ద్వారా నైపుణ్యం కలిగిన కళాకారులను ప్రోత్సహించేందుకు కలిసి వచ్చామనీ మన కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం అంకితభావాన్ని చెబుతుందనీ తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనమన్నారు. నిర్వాహకులు సోమ్‌నాథ్, అభిజిత్లు మాట్లాడుతూ.. బెంగాల్ హ్యాండ్లూమ్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహించే సిల్క్ ఆఫ్ ఇండియా, శతాబ్దాలుగా చేనేత నేసే సంప్రదాయాన్ని సజీవంగా ఉంచిన కళాకారులకు సాధికారత కల్పించాలనే నిబద్ధత ఈ ఎక్స్‌పో ప్రాంతం అంతటా 50 మాస్టర్ వీవర్ల నుండి చేతితో నేసిన వస్త్రాలు సాంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడిందన్నారు. బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారు.

బేగంపేట్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం ఒకరి మృతి..



నవతెలంగాణ-బంజారాహిల్స్

సోమవారం తెల్లవారు జామున హైదరాబాద్‌లోని పంజాగుట్టలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. వేగంగా వెళ్లున్న టెంపో వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న మణుగూరు ఎస్‌పీఎఫ్ఎస్ఐ శంకర్‌రావు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన కూతురు ప్రసన్న అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం మృతు దేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు వెల్లడించారు. వీరు ఇరువురు సికింద్రాబాద్ మార్గం నుండి బయలుదేరి సోమాజిగూడలోని ఏసియన్ గ్యాస్ట్రాలజీ ఆస్పత్రికి వెళుతున్నట్టు సమాచారం.

హైడ్రాతో హైదరాబాద్‌కు పూర్వ వైభవం..

కూల్చివేతలు హర్షణీయం.. డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్లో అక్రమ నిర్మాణాలు, చెరువులు, కాలువలు కబ్జాలపై హైడ్రా తీసుకుంటున్న చర్యలను డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అక్రమ కబ్జాలను తొలగించడం, ప్రభుత్వ స్థలాలను కాపాడడం కోసం హైడ్రా చేస్తున్న పని ప్రశంసనీయమన్నారు. ఈ కృషి ద్వారా నగరంలోని పర్యావరణాన్ని సంరక్షించడం, నీటి వనరులను కాపాడుకోవడం లక్ష్యం అని డిప్యూటీ మేయర్ స్పష్టం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, హైడ్రా సిబ్బంది, అధికారుల కృషిని ప్రశంసిస్తూ, వారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని డిప్యూటీ మేయర్ సూచించారు.



డిప్యూటీ మేయర్‌కు ఆహ్వానం

ఎన్‌జీఆర్ఐ, ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి కళావరోహణ పురస్కరంగా, శివ పంచాయతన, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ఠాపన కుంభాభిషేక మహోత్సవానికి విచ్చేయాల్సిందిగా ఆలయ నిర్వాహకులు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతె శోభన్ రెడ్డి దంపతులకు తార్నాకలోని వారి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అభయాంజనేయ స్వామి దేవాలయం ఎండోమెంట్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి వేణుగోపాల్ రెడ్డి, నాగయ్య అర్చకులు సిబ్బంది, పాల్గొన్నారు.

పీటీఎల్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా డా.సోమేశ్వర్..

- పీటీఎల్స్‌ను కాంట్రాక్టుగా అప్ గ్రేడ్ చేయాలి

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఓయూకు చెందిన డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశంలో పీటీ ఎల్స్ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ గోవింద్ కందుల, డాక్టర్ నర్సయ్య ఎంపికయ్యారు. ట్రెజరర్‌గా డాక్టర్ విష్ణు భూపతి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ పరశురాం, డాక్టర్ ప్రసన్న దొడ్డి, డాక్టర్ రవీందర్ ఎన్నుకు న్నారు. నూతన కార్యవర్గం, ఫుల్ వర్క్ లోడ్ ఉన్న పార్ట్ టైం టీచర్లలందరినీ అసిస్టెంట్ ఫర్ సేల్ కాంటాక్ట్‌గా అప్‌గేడ్ చేయాలని, మిగతా పార్ట్ టైం టీచర్లందరికీ కాంగ్రెస్ పార్టీ అభ్యాసం మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా 12 నెలల పాటు రూ. 50 వేల చొప్పున వేతనాలు సాధించడానికి ప్రయత్నం చేస్తామని సోమేశ్వర్ అన్నారు. తనను ఎన్నుకున్న పీటీఎల్స్‌కు కృతజ్ఞతలు చెప్పారు. ఐక్యతతో ముందుకు పోతే డిమాండ్స్ నెరవేరుతాయన్నారు. పలువురు డా.సోమేశ్వర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బేగంపేట్



తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నానని, ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. సోమవారం పద్మారావు నగర్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు పార్క్‌లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే తగు చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారు లను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. గతంలో సరైన సౌక ర్యాలు లేక ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. తాను వచ్చిన తర్వాత పార్క్‌ను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దామ ని, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామని, వాకర్స్ కు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో ఇప్పుడు పార్క్‌కు వచ్చే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని వివరించారు. పార్క్ అభివృద్ధికి అన్ని రకాల సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పార్క్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చక్రధర్, సభ్యులు కృష్ణారావు, జీకే రావు, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు సురేష్, వినోద్, గజ్జెల శ్రీనివాస్, ముక్కా శ్రీనివాస్, సుధాకర్, వెంకట్ తదితరులు ఉన్నారు.

యాదవ్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కృష్ణాష్టమిని పురస్కరించుకొని సోమవారం బోయిన్‌పల్లి యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. చిన్నపిల్లలతో కృష్ణవేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి మధు, బద్రి యాదవ్, అరుణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, ముఖేష్ యాదవ్, పాండు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొరవి కృష్ణ స్వామి జయంతి వేడుకల్లో..

నవతెలంగాణ-కంటోన్మెంట్

అంతకుముందు ఎమ్మెల్యే శ్రీ గణేష్ జూబ్లీ బస్టాండ్ ఆవరణలోని కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణ స్వామి జయంతి వేడుకల్లో పాల్గొని కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల అలంకరించి ఆయన సేవలను కొనియాడారు. అలాగే ముదిరాజ్ సంక్షేమం కోసం తన వంతు ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని కూడా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



ఘనంగా కొరివి కృష్ణ స్వామి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సమితి చైర్మెన్ పిట్ల నాగేష్ అధ్యక్షతన జూబ్లీబస్టాండ్ కొరివి కృష్ణ స్వామి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.గణేష్, శాసనసభ ఉపాధ్యక్షుడు బండ ప్రకాష్, కార్పొరేషన్ చైర్మెన్ జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొని కృష్ణ స్వామి సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంక్షేమం కోసం చేయాల్సిన పనులను చైర్మెన్ పిట్ల రాకేష్ ఆహుతిలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సమితి ప్రతినిధులు కూడా పాల్గొని పలు విషయాలను ప్రస్తావించారు.

ఓయూలో మదర్ థెరిస్సా జయంతి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట భారత రత్న మథర్ థెరిస్సా 114వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఓయూ జేఏసీ చైర్మెన్, క్రైస్తవ నేషనల్ సెక్యులర్ ఫ్రాంట్ అధ్యక్షుడు గద్దం అశోక్ మాట్లాడుతూ.. ప్రార్థించే చేతుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే సామెత అక్షరాల నిరూపించిన వ్యక్తి థెరిసా అన్నారు. భారత దేశంలో పేదలకు ఆమె చేసిన సేవాలు ఎనలేనివన్నారు. కార్యక్రమంలో జాన్ అబ్రహం, దయాకర్ ,నరేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-బేగంపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పందేళ్ల తర్వాత సీఎంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉండి, ప్రజలకు సహాయ సహకారాలందిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్తున్న దృష్ట్యా, సికింద్రాబాద్ నల్లగుట్ట నుండి పలువురు నాయకులు బీఆర్ఎస్. నుండి స్వచ్ఛందంగా వచ్చి, సనత్ నగర్ అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ డా. కోట నీలిమ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరిలో ముక్తార్ అహ్మద్, ఎండి. ఇబ్రహిం, అష్ఫక్ ఖురేషి, ఎం.డి.అజర్, అబ్దుల్ రహీం, అబ్దుల్ సమి, ఎండి. సిద్దిక్, ఒబేద్ లున్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ బ్లాక్ ప్రెసిడెంట్ త్రికాల మనోజ్ , శ్రీను పాల్గొన్నారు.

వినోభ నగర్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తా

- డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి

నవతెలంగాణ-ఓయూ



తార్నాక డివిజన్‌లోని వినోభ నగర్ కాలనీవాసులు ఆదివారం సమస్యలపై డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి కు వారి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే.. ఈ విషయంపై స్పందించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయుసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి సోమవారం జీహెచ్ఎంసీ పలు అధికారులతో కాలనీ వాసులతో కలిసి వినోద్ నగర్ బస్తీలో పర్యటించారు. వారి సమస్యలలో భాగంగా వినోద్ స్మశానవాటికను తనిఖీ చేశారు. స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడానికి స్థలం, స్నానాలు నిర్వహించడానికి బోర్ కనెక్షన్, టాయిలెట్స్, రోడ్డు, స్ట్రీట్ లైట్లు, వృద్ధులు కూర్చోవడానికి బెంచీలు తదితర కనీస సదుపాయాలను కేటాయించాలని కాలనీ వాసులు డిప్యూటీ మేయర్‌ని కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ స్పందిస్తూ వినోద్ నగర్ స్మశానవాటికను మల్లాపూర్‌లోని వైకుంఠదామం లాగా సుందరీకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. కావాల్సిన సదుపాయాలపై నివేదిక తయారు చేయాలని జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే శానిటేషన్‌లో భాగంగా డిఈను వెంకటేష్‌ను స్మశాన వాటిక లోపల పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ లాల్, వినోబా నగర్ కాలనీ వాసులు అధ్యక్షుడు మహేష్, మంత్రి ప్రవీణ్ కుమార్, నరసింగరావు, జయా ,వినోద్ కుమార్, కిరణ్ కుమార్, హనుమంతు, ఆంజనేయులు, కేశవులు, పాల్గొన్నారు.

'కొరివి కృష్ణస్వామి జీవితం స్ఫూర్తిదాయకం'

- తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



బహుజన సమాజ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, హైదరాబాద్ నగర తొలి మేయర్ కీర్తిశేషులు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జీవితం స్ఫూర్తిదాయకమని తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మెన్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. కృష్ణస్వామి 131వ జయంతి సందర్భంగా సోమవారం హైదర్‌గూడ, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లోని ముదిరాజ్ మహా సభ రాష్ట్ర కార్యాలయంలో కృష్ణస్వామి చిత్ర పటానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ సామాజిక, రాజకీయ ఉద్యమాలకు నాందీ పలికి సమాజానికి కృష్ణస్వామి అందించిన సేవలను మరువలేనివన్నారు.నగర మేయర్, ఆంధ్ర మహా సభ నిర్వహకుడిగా, రచయిత, జర్నలిస్ట్‌గా సేవలు అందించి ప్రజల మన్ననలను పొందిన గొప్ప వ్యక్తి కృష్ణస్వామి అని కొనియాడారు. 1957లో నగర మేయర్‌గా ఎన్నికై నగర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, హైదరాబాద్ చరిత్రను తెలుసుకునేందుకు కృష్ణస్వామి రచనలు ప్రామాణిక ఆధారాలుగా నిలబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నీలా రాములు, యువత రాష్ట్ర అధ్యక్షులు బల్ల సత్తయ్య, ఉపాధ్యక్షులు యాదగిరి, రవికాంత్, కనకయ్య, నాయకులు బొక్కా శ్రీనివాస్ ముదిరాజ్, కృపా సాగర్, పోకల రవి, సాంబమూర్తి, కృష్ణమూర్తి, సురేష్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

3

మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్

మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com





శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు

తీరు మార్చుకోకపోతే సర్వీస్ నుంచి తొలగిస్తాం

- లంచాలు, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు
- నగర సీపీ శ్రీనివాస రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

లంచాలు, వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడినట్టు రుజువైతే ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగిస్తామని హెచ్చరించారు. మధురానగర్, బోరబండ ప్రాంతాలలో పోలీసులపై వచ్చిన ఆరోపణలపై సీపీ స్పందించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని సీసీసీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. పలుమార్లు హెచ్చరించినప్పటికీ తీరుమారని అధికారులపై నిఘా పెడతామని వివరించారు. అవినీతికి పాల్పడినట్టు రుజువైతే ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగిస్తామని తేల్చి చెప్పారు. మసాజ్ సెంటర్లు, చిరు వ్యాపారుల, పాన్ షాపుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడొద్దని హైదరాబాద్ సీపీ శ్రీనివాస రెడ్డి సూచించారు.

దేవినగర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలోని దేవినగర్‌కు జి.మధురి ఇల్లు షాక్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం ఘటన స్థలానికి వెళ్లి బాధితురాలిని పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, మణెమ్మ, మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి, రహీమ్, సత్తమ్మ, పడాల ఆనంద్, రాజిరెడ్డి, జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, కాలనీవాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



- కుషాయిగూడ ఏసీపీ మహేష్

నవతెలంగాణ-కీసర

ప్రజలు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కుషాయిగూడ ఏసీపీ మహేష్ అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కీసర పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల కమిటీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గణేష్ మండప నిర్వాకులు ప్రతి ఒక్కరూ ముందస్తుగా యాప్‌లో అనుమతి తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ యాప్‌లో విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలన్నారు. కీసర సీఐ వెంకటయ్య మాట్లాడుతూ...గణేష్ మండపాల నిర్వాకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలన్నారు. మట్టి గణేష్‌లను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మెన్ మల్లేష్ యాదవ్, కీసర విద్యుత్ శాఖ ఏఈ మురళీకృష్ణ, కౌన్సిలర్లు, వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సలోమికి గోల్డ్ మెడల్



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ డ్రాగన్ పిస్ట్ షోటోఖాన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలను చక్రిపురంలోని సిరి గార్డెన్‌లో డ్రాగన్ పిస్ట్ చైర్మెన్ కంటే సత్య శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలకు కురునెల్లి సలోమి అండర్ 17 విభాగంలో పాల్గొని గోల్డ్ మెడల్, మహిళా చాంపియన్ షిప్ సాధించింది. దీంతో సలోమికి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్‌ను మాస్టర్ జయంత్‌రెడ్డి, ఆర్గనైజర్ సత్య శంకర్‌లు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్నన్ గౌడ్, మాస్టర్ చందర్, సుమన్, దయాకర్, సురేష్,హేమంత్, సంతోష్, సుప్రియ, రమేష్, తెలంగాణ మాస్టర్స్ అసోషియేషన్ సభ్యులు సలోమిని అభినందించారు.

సఫిల్ గూడ చెరువును రక్షించాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సఫిల్‌గూడ చెరువులోకి మురుగు నీరు వదులుతున్న వారితో మాట్లాడి సివరేజ్ డైవర్షన్ పనులను చెప్పట్టి సఫిల్ గూడ చెరువును రక్షించాలని వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులను, హెచ్‌ఎండీఏ అధికారులను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. సోమవారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మురు గు నీరు చెరువులోకి చేరడం వల్ల గుర్రపు డెక్క ఎంత తీసినా మళ్లీ వస్తోందన్నారు. దీంతో దోమలు, దుర్వాసన సమస్య తీవ్రంగా కావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. సమస్యను జోనల్ కమిషనర్ రవికిరణ్, డీఈ మహేష్‌ల దృష్టికి తీసుకెళ్లగా వారు 10 రోజులలో పూర్తి స్థాయిలో గుర్రపు డెక్క తొలగిస్తామని, మురుగు నీరు వదులుతున్న ఇండ్ల యజమానులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, త్రివేద్, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సోనియాగాంధీ నగర్ సంక్షేమ సంఘం ఎన్నిక



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని ఓల్డ్ సోనియా గాంధీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె.ప్రభావతి, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్‌బాబు, కాలనీ ఉపాధ్యాక్షులుగా బి. వెంకట్రావు, జి.రాంచందర్, కోశాధికారిగా సి.ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిలుగా ఎమ్ యాకొబ్, వి.కృష్ణ, డి.సతీష్, కార్యనిర్వహక కార్యదర్శిలుగా ప్రతాప్ రెడ్డి, టి.వెంకటేష్, సలహదారులుగా అప్పారావు, వెంకటరమణ, మన్యం రాజు, భనవరాజు, కార్యవర్గ సభ్యులుగా అంజిలప్ప, నాగరాజు, శోభన్‌బాబు, ప్రసాద్, లోకేష్, కాంతరావు, సుబ్బారావు, కల్యాణిరెడ్డి, ఎం. లక్ష్మి, సత్యను ఎన్నుకున్నారు. వారు కాలనీ ప్రజల సమక్షంలో సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..ఎమ్మెల్యే, కార్పొరేటర్, అధికారులు, కాలనీవాసుల సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్న కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల బాల్ రెడ్డి, సీసీఎస్ ప్రతినిధి పద్మారెడ్డి, బాల నర్సింహ్మా మల్లేష్, సంపత్, దయాకర్ రెడ్డి, వెల్డింగ్ శ్రీను, భిక్షపతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కీసరలో.. గోపిక, శ్రీకృష్ణుడి వేశధారణలతో నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు



బీజేఆర్ కాలనీలోని గోపి కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

- పలు పాఠశాలల్లో శ్రీకృష్ణుడు,
- గోపికల వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

నవతెలంగాణ-ఘట్కేసర్

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘట్కేసర్ పట్టణంలోని హెూలీ ఫేయిత్ గ్రామర్ హై స్కూల్, ఎన్ఎఫ్‌సీ నగర్‌లోని మామ్స్ ఏంజెల్ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాంశాలలోని చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణతో పోటీ పడ్డారు. విద్యార్థి దశలోనే మహాభారతం, భాగవతం, రామాయణం వంటి చరిత్రలు వాటి ప్రాధాన్యతను వేషధారణతో ప్రదర్శించడం వల్ల విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదిగే అవకాశం ఉంటుందని కరస్పాండెంట్ జితేందం రెడ్డి తెలిపారు. అత్యుత్తమ వేశాధారణతో పాటు ఉత్తమంగా ప్రదర్శనలు చేసిన విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు.

గోపికృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో..

కాప్రాలో..

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను బీజేఆర్ కాలనీలోని గోపి కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై శ్రీకృష్ణ దేవాలయంలోని శ్రీ కృష్ణుడిని సందర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, బీజేఆర్ కాలనీ అధ్యక్షుడు రహీమ్, మణెమ్మ స్వామి, సత్తమ్మ, పడాల ఆనంద్, ప్రమోద్, రాజు, రమేష్ యాదవ్, వెంకటయ్య యాదవ్, కాలనీ వాసులు గగన్ కుమార్, నర్సింహ చారి తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

మల్కాజిగిరి సర్కిల్ ఆనంద్ బాగ్ ఫ్లైఓవర్ వద్దనున్న సాయిబాబా ఆలయంలో సోమవారం క్రోధి నామ సంవత్సర శ్రావణమాసం అష్టమి (కృష్ణాష్టమి) సందర్భంగా ఆనంద్ బాగ్ సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయిబాబా స్వామి, శ్రీకృష్ణ స్వామి వార్లకు, అభిషేకంతో పాటు, కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారని ఆలయ పూజారి సత్య పండిట్ తెలిపారు. ఈ కార్యక్రమంలోసాయిబాబా ట్రస్ట్ చైర్మెన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మరావు, ట్రెజరర్ రామ కృష్ణ, ఆర్ఎస్ మూర్తి, మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, భక్తులు, పాల్గొన్నారు.

కీసరలో..

శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా చీర్యాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల ప్రసాదాలు, వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి అర్చనలు చేశారు. అనంతరం స్వామివారికి (ఊజాల సేవ) ఉయ్యాల సేవ నిర్వహించారు వెన్నను ప్రసాదంగా భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ మల్లారపు లక్ష్మీనారాయణ , ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు. నాగారం సెరినిటీ పాఠశాలలో విద్యార్థులు గోపిక శ్రీకృష్ణుడు వేశధారణలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత ,పాఠశాల ప్రిన్సిపాల్ నోముల జంగిరెడ్డి పాల్గొన్నారు.

జవహర్‌నగర్‌లో..

శ్రీకృష్ణ భగవానుని ఆశీస్సులు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో శ్రీమల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్లు గొడుగు వేణు, మేకల లలిత యాదవ్, కృష్ణ గౌడ్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ నరసింహ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడు వినయ్ కుమార్, శ్రీమల్లన్న యాదవ సంఘం సభ్యులు యాదగిరి యాదవ్, మిట్టు యాదవ్, అశోక్ యాదవ్, రామకృష్ణ యాదవ్, రాజు యాదవ్, శ్యామ్ యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఘట్కేసర్‌లో గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణతో చిన్నారులు



కేసీసీ అధ్యక్షులు నాగిరెడ్డి సంజీవరెడ్డి మనుమరాలు రాధాగా, మనుమడు అధిత్రి కృష్ణుడి వేషధారణలో అలంకరించారు. -నవతెలంగాణ,కాప్రా



జవహర్‌నగర్‌లో నిర్వహించిన శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలో పాల్గొన్న మేయర్‌శాంతి.



ఉప్పల్‌లో కృష్ణుడి వేషధారణలో చిన్నారి



ఉప్పల్‌లో ఉట్టి కొడుతున్న చిన్నారులు

అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

- రూ.3,10,000 విలువగల పదికిలోల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒడిస్సా నుంచి తీసుకొచ్చి ధూల్‌పేట్‌లో గంజాయిని సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఐదుగురు నిందితుల నుంచి పది కిలోల గంజాయి, రూ.3వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ.3,10,000 ఉంటుందని పోలీసులు తెలిపారు. సోమవారం డీసీపీ సుదీంద్రా తెలిపిన వివరాల మేరకు ధూల్‌పేట్‌కు చెందిన మహేంద్రా సింగ్, ఓడిస్సాకు చెందిన భరత్ అల్యాన్, పద్మతులా అల్యాన్, మంగల్‌హాట్‌కు చెంది న సుమన్ బాయ్, కాటేదాన్‌కు చెందిన అమీర్ సింగ్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. సులువుగా డబ్బులు సంపాదించాలంటే గంజాయిని సరఫరా చేయాలని నిర్ణయించారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేస్తున్న నిందితులు ధూల్‌పేట్‌కు తరలిస్తున్నారు. కావాల్సిన వారికి, తెలిసిన వారికి అధిక ధరలకు విక్రయిస్తు న్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. గతంలో భరత్, అమీర్‌పై ఖమ్మం పోలీస్ స్టేషన్‌లో కేసులున్నాయని డీసీపీ తెలిపారు.

యువత చెడు అలవాట్లకు బానిసలు కావొద్దు



- మేడ్చల్ ఏసీపీ రాములు
- శామీర్‌పేట్‌లో వాలీబాల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-హైదరాబాద్‌డెస్క్

యువత చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని మేడ్చల్ ఏసీపీ రాములు అన్నారు. శామీర్‌పేట్ పోలీసుల ఆధ్వర్యంలో మజీద్‌పూర్ గ్రామంలోని జైన్ హెరిటేజ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన వాలీబాల్ క్రీడా పోటీలను సోమవారం ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ క్రీడాకారులతో కరచాలనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్ల వైపు చూడకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఎస్ హెచ్‌ఓ శ్రీనాథ్ మాట్లాడుతూ.. పోలీసులకు, ప్రజలకు మధ్య స్నేహపూర్వక వాతావరణం కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువకులలో దాగిన ప్రతిభను వెలికితీయడానికి ఈ పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఒక్కరోజు జరిగే ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఉమ్మడి శామీర్‌పేట్ మండలం నుంచి 18 టీమ్‌లు పాల్గొన్నాయని ఎస్‌హెచ్‌ఓ పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి పోలీస్ టీం, జగన్ గూడ టీం ఫైనల్‌కు చేరాయి. ఫైనల్లో రెండు టీంలు తలపడగా పోలీస్ టీం విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్, ఎస్ఐలు మునీందర్, హారిక, దశరథ్, పరుశురాం, పోలిస్ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.



యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కెక్కిన మైథిలి ఆర్ట్స్ నాట్య సంస్థ



నవతెలంగాణ-కల్చరల్

బాల నర్తకులు గణపతి ప్రార్ధనను శాస్త్రీయ నృత్య రీతిలో నర్తించి ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందకుపైగా నాట్య సంగీత కళాకారులు తమ ప్రదర్శనలతో మూడు గంటల వీక్షకులను ఆకట్టుకున్నారు. సోమవారం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మైథిలి ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో జరిగిన నృత్య సంగీత ప్రదర్శనకు భారత్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయ సమన్వయకర్త కె.వీ.రమణా రావు అధ్యక్షత వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పూర్వ సభ్యుడు పోకల అశోక్ కుమార్, సినీ దర్శకుడు ఎస్.ఆర్.రెడ్డి నటి కావేరి సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మలు మాట్లాడుతూ మైథిలి దినకరన్ నిర్వహణ సామర్థ్యాన్ని అభినందించారు. నాట్య గురువులు పసుమర్తి శేషుబాబు, వేదాంతం నాగ చలపతిలు అతిథులుతో కలిసి గురువులు కృష్ణప్రియ, నాగ జ్యోతి, డాక్టర్ అనిత, ఆశ, ప్రసన్న, కృష్ణ వాగ్దేవిలను సత్కరించారు. అనంతరం రమణారావు మాట్లడుతూ మైథిలి ఆర్ట్స్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేస్తున్నట్లు ధ్రువ పత్రం మైథిలికి అందజేశారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com

శిల్పారామంలో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

మాదాపూర్‌లోని శిల్పారామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం సంధ్యకార్తీక్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యాం తం అలరించింది. ఈజిప్ట్ నుండి 14 మంది విదేశీ అతిథులను ఎంసీ హెచ్‌ఆర్డీ డిపార్ట్‌మెంట్ వారు శిల్పారామంలో నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలకు హాజరయ్యారు. డైరెక్టర్ జనరల్ ఎంసీహెచ్‌ఆర్డీ, ఈఓ స్పెషల్ చీ ఫ్ సెక్రటరీ గవర్నమెంట్ అఫ్ తెలంగాణ డాక్టర్ శశాంక్ గోయల్ హాజరై కళాకారులను అభినందించారు. ముద్దు లాడేయ్, ముద్దు గారేయ్ యశో ద, మొదలైన అంశాలను కళాకారులూ స్ఫూర్తి, శాంకరి, ఉదయ్ కుమార్, మానస స్నిగ్ధ, రుషిక‌శ్రీ, అక్షర, బిందు, సాత్విక, లాస్య, అస్మిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

రాజేంద్రనగర్ సర్కిల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్‌పరిధిలోని వివిధ పాఠశాలలు, కాలనీలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అత్తాపూర్‌లో ఉన్న ఢిల్లీ బ చపన్ స్కూల్లో కృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ రూపంలో తయారైన చిన్నారులు వెన్న కుండాను పగల గొట్టి సంబురాలు జరుపుకున్నారు. ప్రతి పండుగాను చిన్నారులతో కలిసి ఆహ్లాదంగా జరుపుకుంటామని స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి అన్నారు. చిన్నప్పటినుంచి విద్యార్థులకు సంస్కృతీ సాంప్రదాయాలను తెలపాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరి, ఉపాధ్యాయులు రష్మీ జోషి, హైమ, మీనాక్షి, భారతి, కుల్దీప్ కౌర్, పూజా శర్మ, జ్యోతికృష్ణ, వైష్ణవి, సుమన్, కళ్యాణి, సప్న, అనూష, పూజ, మహేశ్వరి, స్కూల్ సిబ్బం ది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ వసంత్ చవాన్ కన్నుమూత..

- మూత్రపిండ సమస్యతో బాధపడుతున్న ఎంపీ
- గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్‌లో కొద్ది రోజులుగా చికిత్స
- పరిస్థితి విషమించి మృతి.. పలువురి సంతాపం..

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంగ్రెస్ సీనియర్ నేత, మహరాష్ట్రలోని నాందేడ్ ఎంపీ వసంత్ చవాన్ (70) అనారోగ్యంతో కన్ను మూశారు. కొంతకాలంగా మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న ఆయన ఈ నెల 13వ తేదీన శ్వాస సంబంధిత సమస్యతో నాందేడ్‌లోని ఓ హాస్పిటల్‌లో చేరారు. అయితే మెరుగైన చికిత్స కోసం ఇటీవల ఆయనను హైదరాబాద్‌కు వాయుమార్గంలో తరలించారు. దీంతో కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం విషమించి సోమవారం ఉదయం 4 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు ఎంపీ వసంత్ చవాన్ మతి చెందిన విషయాన్ని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సోమవారం ధ్రువీకరించింది. ఆయన అంత్యక్రియలు నాందేడ్‌లో నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న కిమ్స్ వైద్య బృందం ఎంత ప్రయత్నించినప్పటికీ, ఆయనను కాపాడలేకపోయారని తన ప్రకటనలో తెల్పింది.

పలు రోగాలతో ఇబ్బంది..

వసంత్ చవాన్ హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్సెఫలోపతితో సహా పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మెదడుకు ఆక్సిజన్ అందకపోవడంతో రక్త ప్రవాహం తగ్గడం వల్ల సంభవించే వ్యాధి ఇది. ఒక రకంగా చెప్పాలంటే మెదడు పని చేయకపోవడం లాంటిది. అలాగే శ్వాసకోశ వైఫల్యం, మూత్రపిండ వ్యాధి కారణంగా చవాన్‌కు గుండె ఆగిపోయిందని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. ఆయనను వెంటిలేటర్‌పై ఉంచి మల్టీడిసిప్లినరీ వైద్యుల బృందం చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయిందని వెల్లడించింది.

టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ రాష్ట్ర సదస్సుకు రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను హాజరుకావాలని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమార్, కొమ్ము విజయ్, లెక్చరర్ సైదులు, టీచర్ పి.విజయ్ కోరారు. ఈ మేరకు సోమవారం మంత్రిని సంఘం ప్రతినిధుల బృందం కలిసి ఆహ్వానం పత్రం అందజేశారు. సదస్సుకు వచ్చేందుకు ఆయన సానుకూలత వ్యక్తం చేశారని వారు తెలిపారు. వచ్చేనెల 6న మధ్యాహ్నం 2గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ సదస్సు జరగనుందని, ఆ సదస్సుకు ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో పని చేసే టీచర్లు, లెక్చరర్స్ దేశంలో, రాష్ట్రంలో చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి బాగోగులు పట్టించుకునే నాథుడే లేరన్నారు. ప్రయివేట్ టీచర్స్ లెక్చరర్స్ గొంతుకగా టీపీటీఎల్ఎఫ్ పనిచేస్తుందన్నారు. ఎన్నో ఏండ్లుగా విద్యారంగానికి సేవ చేస్తూ ఎలాంటి గుర్తింపునకు నోచుకోని ప్రయివేట్ విద్యాసంస్థల టీచర్స్ లెక్చరర్స్ పని చేస్తున్నారని, వారికి గుర్తింపు గౌరవం కావాలని కోరుతూ వచ్చేనెల 6న ఎస్వీకేలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. దీనికి రాష్ట్రంలోని టీచర్స్ లెక్చరర్స్ అందరూ హాజరు కావాలని టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.

వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి



- బాలానగర్ సీఐ నవీన్ కుమార్

నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ జోన్ పరిధి గణేష్, నవరాత్రులను పురస్కరించుకుని మండపాల నిర్వాహకులు, వివిధ మత పెద్దలు, స్థానిక నాయకులు, నిర్వాహకులతో పీస్ కమిటీ సమావేశాన్ని సోమవారం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు నేతృత్వంలో సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో బాలానగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ బాలానగర్ జోన్ డివిజన్ పరిధిలో వినాయక చవితి వేడుకల మేరకు.. శాంతిభద్రతల నేపథ్యంలో సోమవారం శాంతి సమావేశం జరిగింది. వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ఆటంకాలు సృష్టించకుండా, సామరస్యంగా జరుపుకోవాలని బాలానగర్ సీఐ నవీన్ కుమార్ సూచించారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు, ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ఇతరుల మనోభావాలను గౌరవిస్తూ శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. అందుకు అన్ని వర్గాల వారు సహకరించాలన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకునే వారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తప్పని సరిగా... పోలీస్, విద్యుత్ శాఖలకు ముందస్తు సమాచారం ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. గణేష్ మండపాల వద్ద డీజే సౌండ్ నిషేధించామని తెలిపారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ కుమార్, శాంతిభద్రతల విభాగం హాజీ మియా, మక్బూల్ పాషా, రాంనారాయణ్, సంధ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐటీఎఫ్ సమావేశానికి ఎస్‌డబ్ల్యూయూ నాయకురాలు జయ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆల్ ఇండియా అర్బన్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ మీటింగ్, వర్క్‌షాప్ ఈనెల 29,30వ తేదీల్లో గోవాలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ఇండియన్ నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(ఐఎన్‌టీడబ్ల్యూఎఫ్) తరపున తెలంగాణ నుంచి ఎస్‌డబ్ల్యూయూ రాష్ట్ర నాయకురాలు ఎ.జయ(కండక్టర్) హాజరు కావాలని ఆహ్వానం పంపించింది. ఈ మేరకు సోమవారం టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ(ఐఎన్‌టీయూసీ) యూనియన్ తరపున ఈనెల 28వ తేదీన గోవాకు బయలుదేరి వెళ్లనున్న జయను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి, టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ సయ్యద్ మహమూద్, అడిషనల్ జనరల్ సెక్రటరీ గొడిశాల అబ్రహం, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ వైడీ బెన్ సుశీల్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు వి.కల్పనా, వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం



- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

స్వచ్ఛంద సంస్థలు, దాతలు, కార్పొరేట్ ఆస్పత్రులు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని, సద్వినియోగం చేసుకోవాలని కొలు కుల జగన్ అన్నారు. సోమవారం మదర్ థెరిసా 114 జయంతి సందర్భంగా హెల్పింగ్ హార్ట్ సొసైటీ ఆధ్వర్యంలో.. మల్లారెడ్డి ఆస్పత్రి(సురారం)నేతృత్వంలో జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, మగ్దూం నగర్‌లోని సొసైటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్‌తో పాటు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. సొసైటీ ఆధ్వర్యంలో పేద ప్రజల, విద్యార్థుల కోసం సామాజిక సేవ చేయడం పట్ల హర్షనీయమన్నారు. అనంతరం పరీక్షలు చేయించుకున్న వారికి మందులు పంపిణీ చేశారు. తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ మేరకు పేద విద్యార్థినికి నోటుబుక్కులు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు టి.దేవి,ఝాన్సీ, సుభాష్, అరుణ్, సాత్విక, నిహాల్ రాజ్, సహస్ర, నాగేష్, మల్లారెడ్డి ఆస్పత్రి వైద్య బృందం, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మేయర్ కొరవి కృష్ణ స్వామి 131 వ జయంతి



నవతెలంగాణ-బాలానగర్

హైదరాబాద్ నగర మాజీ మేయర్ కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ 131వ జయంతి వేడుకలు బాలానగర్‌లో సోమవారం స్థానిక ముదిరాజ్ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో.. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ పరిధిలోని శోభన సెంటర్‌లో ఏర్పాటు చేసిన మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాన్ని ముదిరాజ్ బంధువులు ఆవిష్కరించారు. ఈ మేరకు కృష్ణ స్వామి జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన చేసిన సేవలను సంఘ సభ్యులు కొనియాడారు. కృష్ణ స్వామి ముదిరాజ్ హైదరాబాద్ నగరానికి భవిష్యత్ కార్యాచరణ రచించి చేసిన అభివృద్ధి పనులే నేటికీ కొనసాగుతున్నాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన ముదిరాజ్ బంధువులు హాజరయ్యారు.

రాజధాని పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట పరిది, పాపిరెడ్డి నగర్‌లో గల రాజధాని పాఠశాల క్యాంపస్ గ్రౌండ్‌లో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని వేడుకలు చిన్నారి విద్యార్థుల కేరింతల నడుమ ఎంతో ఉత్సాహంగా సందడి వాతావరణం మధ్య కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్,కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు, మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రతి పండుగ విశిష్టత తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలతో చూపరులను ఎంతో అలరించారు.అనంతరం ఉట్టి కొట్టుకుంటూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్లు యాద రేణుక గుప్తా, యాద కార్తీక్ గుప్తా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గాన సభలో నృత్య సంగీత సమ్మేళనంతో కృష్ణాష్టమి వేడుకలు..



నవతెలంగాణ-కల్చరల్

కృష్ణుడు గోపికల వేషధారణతో బాలలు కొందరు శాస్త్రీయ నృత్యాలతో సదండి చేయగా మరికొందరు గిటార్‌ల పైన శ్రావ్య సంగీతం పలికించారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు కన్నుల పండుగగా వీనుల విందుగా జరిగాయి. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు విక్కీ మాస్టర్ మాట్లడుతూ వాయిస్ ఆఫ్ తెలంగాణ పేరిట ముషీరాబాద్ శాసన సభ్యుడు . ముఠా గోపాల్ జన్మ దినం కూడా ఇదే రోజు జరుపు కొంటున్నమని తెలిపారు. సభా కార్యక్రమంలో .ముఖ్య అతిథిగా విశ్రాంత సెషన్స్ జడ్జి మధుసూదన్ పాల్గొని కళాకారులను అభినందించారు. వేదిక పై వాయిస్ ఆఫ్ సీరింగ్స్ నిర్వాహకుడు జోయెల్ రాజేష్ ను భీమవరం నుంచి శిష్య బృందంతో వచ్చిన నాట్య గురువు భానుశ్రీలను సత్కరించారు. అతిథులుగా బీఆర్ఎస్ నాయకుడు నాగేష్ సంఖ్య శాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ, నటుడు జంగయ్య గౌడ్ రాజశేఖర్ గుప్త పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేని కలిసి, పలు శుభకార్యాలకు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నూతన పనులను త్వరలోనే చేపడతామన్నారు.

నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం కాలనీలోని 'నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అల్లరి చేష్టతో సందడి చేశారు. బుడిబుడి అడుగులతో కోలాటాలతో ఆటపాటలతో చిన్నారులు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సూరారం ఎస్ఐ వెంకటేశం పాల్గొని పిల్లల కళా నైపుణ్యాలను అభినందించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సాంస్కృతి సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.వై.రాజేష్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను తెలియజేశారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నంత స్థాయికి చేరుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎం.అరుణ, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం, పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

" సత్ జ్ఞాన్ పాఠశాల " లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ...

వెంకటేశ్వర నగర్‌లోని "సత్ జ్ఞాన్ పాఠశాల " లో సోమవారం ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి చేసిన అల్లరి చేష్టలు అందరినీ ఎంతగానో అలరించారు. ఈ సందర్భంగా ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు.

ఈ ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్ని కృష్ణులు, గోపికలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పిల్లల కళా నైపుణ్యాలను ఉపాధ్యాయులు అభినందించారు. రానున్న రోజుల్లో విద్యార్థులు ఉన్నంత స్థాయికి చేరుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం కోరారు. జీవితాన్ని సత్యం, ధర్మం, శాంతి, ఆనందంతో గడపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు శ్రీకృష్ణుని యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, పిల్లలు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడ ప్రాంతానికి చెందిన బాలానగర్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సీనియర్ ఉద్యమ నాయకుడు శంకర్ గౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ.. సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో.. వారిని సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి మెరుగైనా వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ శంకర్ గౌడ్ త్వరగా కోలుకోవాలని ఆర్థిక సహాయం అందజేశారు.

బాపూజీ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట పరిధి, వెంకటేశ్వర నగర్‌లో గల బాపూజీ పాఠశాల క్యాంపస్ గ్రౌండ్‌లో సోమవారం శ్రీకృష్ణష్టాష్టమి పురస్కరించుకొని.. వేడుకలు చిన్నారి విద్యార్థుల కేరింతల నడుమ ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మెన్, కరస్పాండెంట్ నవ్వా ప్రభాకర్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు, సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు ప్రతి పండుగ విశిష్టత తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ భావితరాలకు తెలియజేసే విధంగా విద్యార్థులకు తెలుపడం జరుగుతుందన్నారు. చిన్నారి విద్యార్థులు శ్రీకృష్ణుడు గోపిక వేషధారణలతో ఆటపాటలతో సందడి చేశారు.అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.నాగిరెడ్డి, కే.రమేశ్, పి.జగదీష్, చంద్రకళ, సుజాత, శైలజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com

యువతి అదృశ్యం



నవతెలంగాణ -నాగోల్

ఓ యువతి అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం...నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీ రోడ్డు నెంబర్-4లో బండారి సీత వరప్రసాద్ నివాసముంటున్నారు. బండారి సీత వర ప్రసాదిని 20 సంవత్సరాల కిందట భర్తను కోల్పోయింది. ఇద్దరు కుమారులు, ఒక కూతురితో నివాసం ఉంటుంది. సీత వరప్రసాదిని తన కొడుకులతోపాటు పనుల నిమిత్తం బయటికి వెళ్లింది. తిరిగి సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా..కూతురు సుమలత కనిపించలేదు. దీంతో వెంటనే ఆమెకు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. తల్లి కొడుకులు పరిసర ప్రాంతాలలో, బంధుమిత్రుల వద్ద విచారించినా ఎలాంటి ఫలితం లేకపోయింది. ఈ క్రమంలో సుమలత తల్లి నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రాజు అనే వ్యక్తిపై అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఉప్పల శ్రీనివాస్



నవతెలంగాణ-నాగోల్

రక్తదానం ప్రాణదానంతో సమానం అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ నిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మదర్ థెరిస్సా 114వ జయంతి సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ చేపూరీ శేఖర్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం వనస్థలిపురంలోని సెల్ఫ్ ఫైనాన్స్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో హై కోర్టు రిటైర్డ్ జడ్జి బి.చంద్ర కుమార్‌తో కలిసి ఆయన అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటాడని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర రావు, శేషు, శ్రీనివాస్ రెడ్ క్రాస్ చైర్మెన్ నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా కోరల్లో తుమ్మల చెరువు



- 8 ఎకరాల చెరువు రాత్రికి రాత్రే మాయం
- పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందజేత
- హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలి
- సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు
- అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్‌కు చెందిన 8 ఎకరాల తుమ్మల చెరువును రాత్రికి రాత్రే మాయం చేశారని రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం మున్సిపాలిటీ చైర్మెన్ కాంటికర్ మధుమోహన్‌తో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో అనేక చెరువులు భూ కబ్జాకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా 15 సంవత్సరాల నుండి ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి పట్టించుకోక పోవడంతో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపాలిటీలలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెరువులను విచ్చలవిడిగా కబ్జాలు చేశారని ఆరోపించారు.

వినతి పత్రాలు అందజేసినా చర్యలు తీసుకోలేదు...

చెరువుల భూ కబ్జాదారులపై అనేక సార్లు తహసీల్దార్లకు, మున్సిపల్ కమిషనర్లకు, జిల్లా కలెక్టర్లకు, ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాలను అందజేసినా వారిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మళ్లీ ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందన్నారు. దీనికి నిదర్శనమే 8 ఎకరాల తుమ్మల చెరువు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో రాత్రికి రాత్రి మాయమైపోవడం, ఈ నియోజకవర్గానికి సంబంధంలేని వ్యక్తి చేతుల్లో ఈ ప్రాంతం చాలా నష్టపోయిందన్నారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ఎటువంటి సంబంధంలేని వ్యక్తి భూసేకరణ ఇంచార్జిగా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్నారని దీనితో ఈ ప్రాంతం ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అమలు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శివకుమార్ గౌడ్, కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బీజేపీ సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, మామిడి పల్లి మాజీ కౌన్సిలర్ ఈరెంకి వేణు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్ వాక్‌లో ఆటోసాయి నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ- వనస్థలిపురం

మార్నింగ్ వాక్‌లో భాగంగా డివిజన్‌లోని ఆటో సాయినగర్‌లో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో పారిశుధ్య సమస్యతో పాటు, సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో కాలనీ వాసుల తీవ్ర అవస్థలు పడుతున్నారని, ముఖ్యంగా కాలనీలోని పలుచోట్ల వాటర్ పొల్యూషన్ ఏర్పడుతుందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ అధికారులతో సమీక్షించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ, శివారెడ్డి, నర్సిరెడ్డి, శంకర్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

- కౌన్సిలర్ బుడుమల యాదగిరి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ 16వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించినట్లు వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ జల్‌పల్లిలోని డా.పండరి ఇంటి నుండి ఎస్.కే.టైలర్ ఇంటి వరకు మున్సిపల్ సాదారణ నిధులు రూ.5లక్షలతో నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్ సహకారంతో నా వార్డులో అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. త్వరగా పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొరిగే మల్లేష్, దూడల బాల్ రాజ్, ఎస్.కే.సాజిద్, యంజాల వినోద్, సుదర్శన్, గోరిగే శ్రీను, రాపోల్ శ్యాం రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



'ఆదిత్యా నగర్ కాలనీ' కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడలోని ఆదిత్యా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. నూతన అధ్యక్షులుగా పగిడోజు ప్రవీణ్ చారి, ఉపాధ్యక్షులుగా సాపావట్ దేవేందర్, భారతి శంకర్, ఎస్.యాదేశ్వరి యాదగిరి చారి, ప్రధాన కార్యదర్శిగా నేనవత్ బాలాజీ, సహాయ కార్యదర్శిగా ఎస్. సరోజ మధునాయక్, కోశాధికారిగా జే. సురేందర్ నాయక్, కమిటీ సభ్యులుగా ఎస్. నరేందర్, కే. శంకర్, పి. మహేష్, పి. హరికృష్ణ, ఎల్. ఉపేందర్ చారి, ఎస్.మధు నాయక్, ఎస్. కృష్ణ, ఎన్. భాస్కర్, బుచ్చిరెడ్డి, మాచర్ల ఈదయ్య, ఎస్. జైపాల్, ఎం.కౌజేశ్వర్, సంతోచారి, రామ్మూర్తి యాదవ్, గౌరవ సలహాదారులుగా పద్మాచారి, ఎం.రఘు నాయక్, నారోజు యాదగిరి చారి, వలపుదాసు నరేష్, ఆర్.రమేష్, డి.నరేష్‌లను కాలనీ వాసులు ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ చారిని, కమిటీ సభ్యులందరినీ పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షులు ప్రవీణ్ చారి మాట్లాడుతూ కాలనీ వాసుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తర్వాత కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డిని కలిసి పూల మాలలు వేసి శాలువాతో సన్మానం చేసి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



పలు చోట్ల ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్ గుల్ గ్రామంలో ఉన్న మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృ దేవోభవ అనాథ ఆశ్రమ నిర్వహకులు గట్టు గిరి మాట్లాడుతూ 130 మంది మానసిక వికలాంగుల మధ్య కృష్ణాష్టమి సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. ఆశ్రమంలోని మానసిక వికలాంగుల మానసిక ఒత్తిడిని దూరం చేసి, వారు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మానవతా హృదయంతో మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో అనాథలకు దాతలు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, ఆశ్రమవాసులు, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్



డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య నివాసంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

నవతెలంగాణ - నాగోల్









నాగోల్ శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్, నాగోల్ కారోరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్, డివిజన్ యాదవ సంఘం అధ్యక్షులు చింతల కిరణ్ కుమార్ యాదవ్, సంఘం ట్రెజరర్ సిహెచ్ జనార్దన్ యాదవ్, సంఘం ప్రధాన కార్య దర్శి జి. కృష్ణా యాదవ్, ప్రదీప్ యాదవ్, యాదయ్య పాల్గొన్నారు.



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ రాష్ట్ర నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ సింగల్ విండో మాజీ చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థులను ఎంపిక చేయండి

జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. రోహిణి

నవతెలంగాణ - మలక్‌పేట్

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్, కేంద్ర విద్యాలయాల పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు మరియు ఉన్నత పాఠశాలలు కచ్చితంగా తమ పాఠశాలల నుండి 5 గురు విద్యార్థులను ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్-2024-25 నామినేషన్స్ చేయాలని, నామినేషన్స్ ప్రక్రియలో వేగవంతం చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి ఆర్. రోహిణి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ -2024-25 విద్యార్థులకు నామినేషన్స్ ప్రక్రియ జులై 1 నుండి 15 సెప్టెంబర్ 2024 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావ్ జిల్లాలోని అన్ని మండలంలో ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు ఇన్‌స్పైర్ అవార్డ్స్ నామినేషన్స్‌పై పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో నామినేషన్స్‌లో మద్దతుగా ఇవ్వడానికి ప్రతి జోన్ నుండి ఉపాధ్యాయ కో ఆర్డినేటర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ అన్ని యాజమాన్యం పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించి, ప్రతి పాఠశాలల నుండి 5గురు విద్యార్థులకు నామినేషన్స్ పూర్తి అయ్యేటట్టు చూడాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మరియు గైడ్ టీచర్స్ చివరి తేదీ 15 సెప్టెంబర్ 2024 వరకు వేచి చూడకుండా నెలాఖరులోపు 5 నామినేషన్స్ పూర్తి చేయాలని తెలిపారు. ఇన్ స్పైర్ అవార్డ్స్ మానక్ -2024-25 నామినేషన్ ప్రక్రియ ఏమైన సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావ్ 7799171277, 7981950513, 6300869388 సంప్రదించాలని కోరారు.

ఆమరణ నిరాహారదీక్షాపరులను

అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-హయత్‌నగర్

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్, సమగ్ర కుల గణన చేయాలన్న డిమాండ్‌తో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్ష సోమవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. నిన్న హైదర్‌గూడలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ కార్యాలయంలో చేస్తున్న బీసీ సంఘాల నేతలను అదుపులోకి తీసుకొని అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్లో రాత్రి పది గంటల వరకు ఉంచి.. అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో దుండిగల్ మండలం మల్లంపేట కమ్యూనిటీ హాల్ వద్ద దీక్ష చేస్తున్న నాయకులను పోలీసులు వదిలిపెట్టారు. అర్ధరాత్రి అంబేద్కర్ భవన్లో దీక్షను కొనసాగించిన నాయకులు సోమవారం ఉదయం ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ జడ్జెస్ కాలనీలో రెండవ రోజు తమ దీక్షను కొనసాగించారు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్-నలగొండ-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వచ్చి దీక్ష చేస్తున్న బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కలి సంజీవ్ నేత, రజక రిజర్వేషన్ పోరాట సంఘం అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే లను పరామర్శించారు. తర్వాత పరామర్శించిన వారిలో బీసీ జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్, బహుజన సేన గౌరవ అధ్యక్షులు కదిరే కృష్ణ ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఈ విషయం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్.. దీక్ష చేస్తున్న నాయకులను అదుపులోకి తీసుకొని నాగోల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమరణ నిరాహార దీక్షను రెండో రోజు కొనసాగించిన బీసీ సంఘాల నాయకులను పరామర్శించిన వారిలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కెవి గౌడ్, ప్రముఖ బీసీ నాయకులు కటకం నర్సింగ్ రావు, అవ్వరు వేణు కుమార్, వాసుకే యాదవ్, కోట్ల వాసు, మహేష్ గౌడ్, నరహరి తదితర ప్రముఖులు ఉన్నారు.



భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచొద్దు

- ఎల్ఆర్ఎస్ చార్జీలను పెంచొద్దు
- ఇప్పుడు7.5 శాతం ఉన్న స్టాంపు డ్యూటిని 3శాతానికి తగ్గించాలి
- తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసీ

నవతెలంగాణ-హయత్ నగర్



రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచొద్దని, పేదల సొంతింటి కలలను దూరం చేయొద్దని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొంగు వెంకటేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా పేద ప్రజల పైన భారం వేస్తున్నారని, ఒక చేత్తో ఇస్తూ మరో చేత్తో లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు పెంచుకోవడానికి చాలా మార్గాలు ఉన్నాయని అన్నారు. ఒక వైపు రైతు రుణమాఫీ రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ అంటూ ఉచిత పథకాలు ఇస్తూ ప్రజలను సోమరులను చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి ఆదాయం కావాలంటే మార్కెట్ విలువలు పెంచుకోవాలని, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచొద్దని ప్రభుత్వాన్ని కోరారు. దాని మూలంగా పేద, మధ్య తరగతి ప్రజలు సొంతింటి కలలకు దూరం చేసిన వారు అవుతారని అన్నారు.

భూమికి, మార్కెట్ విలువలకు తేడా ఉన్నది వాస్తవమని అందుకు అనుగుణంగా మార్కెట్ వాల్యు ఇప్పుడు ఉన్నదాని కంటే రెట్టింపు చేయడంలో తప్పులేదు కానీ రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల పొట్టగొట్టినందుకే బీఆర్ఎస్ ప్రభుత్వానికి వీఆర్ఎస్ ఇచ్చారని గుర్తుచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజా పాలన అందిస్తారని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని నమ్మి గెలిపించారు. కానీ ఈ ప్రభుత్వం కూడా ఎల్ఆర్ఎస్ చార్జీలు పెంచుతామని, ఇప్పుడు ఉన్న రిజిస్ట్రేషన్ 7.5 శాతం చార్జీలను పెంచి ప్లాటు కొన్న దానికంటే రిజిస్ట్రేషన్ చార్జీలు అధికం చేస్తామని అంటున్నారని మండి పడ్డారు. రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచడం మూలంగా ప్లాటు కొన్న దాని కంటే రిజిస్ట్రేషన్ చార్జిలే అధికమవుతాయని దీని మూలంగా అమ్మకదారులు, కొనుగోలుదారులు ఇబ్బందులకు గురవుతారని గుర్తు చేశారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ చార్జీలు పెంచి రెండు చేత్తో ప్రజలను, ఇటు వ్యాపారులను ఇబ్బందులకు గురి చేసిన వారవుతారని అన్నారు. ఇప్పుడు ఉన్న 7.5శాతం రిజిస్ట్రేషన్ చార్జీలను 3 శాతం తగ్గించాలని తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఒకవైపు రిజిస్ట్రేషన్ చార్జీలు మరోవైపు ఎల్ఆర్ఎస్ చార్జీలు కలిపితే లక్షల రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. మార్కెట్ విలువ పెంచిన ఎల్ఆర్ఎస్ చార్జీలు పెంచకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 142 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉన్నాయని వాటికి వందకు పైగా సొంత భవనాలు లేవని అద్దె భవనాలలో కార్యక్రమాలు వెళ్లదీస్తున్నారని గుర్తు చేశారు.

'మదర్ డెయిరీలో

డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల'

- వచ్చేనెల 2 నుండి 4వరకు నామినేషన్ల స్వీకరణ

నవతెలంగాణ-హయత్‌నగర్

నల్గొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్ సంస్థ అయిన మదర్ డెయిరీలో ఉన్న 6గురు పాలకవర్గం సభ్యుల(డైరెక్టర్ల) పదవి కాలం సెప్టెంబర్ 30న ముగియడంతో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు ఎన్నికల అధికారిగా ఉన్న వెంకట్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నేటి నుంచి 30వరకు, అదేవిధంగా వచ్చే నెల 2నుండి 4వరకు హయత్ నగర్‌లో ఉన్న మదర్ డెయిరీలో నామినేషన్ పత్రాలను ఉచితంగా పొందవచ్చును.

పోటీ చేసే అభ్యర్థులకు వర్తించే నిబంధనలు..

పోటీ చేసే అభ్యర్థులు ప్రతిపాదకులు, బలపరుచువారు అందరు కూడా ఓటు హక్కు గల పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం అధ్యక్షుడు అయి ఉండాలి. అంతకు ముందు జరిగిన 2 సర్వ సభ్య సమావేశాలకు తప్పక హాజరై ఉండాలి. ఒక ఓటు ప్రతిపాదక గాని, బలపర్చడము గాని ఒక అభ్యర్థికి మాత్రమే చేయవలయును. నామినేషన్ పత్రంపై అభ్యర్థి తన ఫోటో అంటించి, తన సంతకం చేసి అభ్యర్థి స్వయంగా వచ్చి ఎన్నికల అధికారికి తన నామినేషన్ పత్రాన్ని అందించాలి. పోటీ చేసే అభ్యర్థి తప్పనిసరిగా తన ఆధార్ కార్డ్, అధ్యక్షుని ఎన్నిక ధ్రువీకరణ పత్రం నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను నామినేషన్ ఫారానిక్ జతపర్చాలి. అదేవిధంగా ప్రతిపాదకుని, బలపర్చు వారి అధ్యక్ష ఎన్నిక ధ్రువీకరణ పత్రం జిరాక్స్ కాపీలను కూడా నామినేషన్ ఫారానికి జతపర్చాలి. పోటీ చేసే వ్యక్తి ప్రాతినిధ్యం వహించు సభ్య సంఘం సమితికి బకాయిలు లేకుండా ఉండాలి. ఒకవేళ బకాయి ఉంటే పోటీకి అనర్హులు.

నామినేషన్ స్వీకరించు తేది...

నామినేషన్ ఫీజు రూ.10000తో 04 సెప్టెంబర్ 2024నాడు బుధవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు హయత్ నగర్‌లోని మదర్ డెయిరీలో నామినేషన్ స్వీకరిస్తారు.

నామినేషన్ పత్రాలు పరిశీలించే తేది..

మరుసటి రోజు అనగా 05 సెప్టెంబర్ నాడు గురు వారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హయత్ నగర్‌లోని మదర్ డెయిరీ కమిటీ హాల్లో, మధ్యాహ్నం 2 గంటకు తర్వాత చెల్లుబాటు అయిన నామినేషన్లను ప్రకటిస్తారు.

నామినేషన్ ఉపసంహరణ గడువు..

నామినేషన్లు ఉపసంహరణ తేదీ 06 సెప్టెంబర్ 2024 నాడు ఉదయం10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు. గడువులోగా ఉపసంహరణ పత్రం ఎన్నికల అధికారికి సమర్పించాలి. నామినేషన్ ఫీజు వాపస్ ఇవ్వబడదు. ఒకసారి నామినేషన్ ఉపసంహరించితే అదే అంతిమం. చెల్లుబాటు అయిన నామినేషన్లు ప్రకటించే తేదీ శుక్రవారం 06 సెప్టెంబర్ నాడు సాయంత్రం 5గంటల తర్వాత. పోటీ లేకుండా ఎన్నికలు ఏక గ్రీవం అయితే అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. ఒకవేళ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు అదే రోజు చిహ్నాలు ప్రకటిస్తారు.

ఓటింగ్ జరిగే తేది...

పోటీ అనివార్యం అయితే హయత్ నగర్‌లోని ఆర్టీసీ కాలనీలో ఉన్న ఎస్వీ కన్వెన్షన్ హాల్ నందు 13 సెప్టెంబర్ శుక్రవారం మధ్యాహ్నం1 గంట వరకు ఎన్నికలు జరుగుతాయి. 2గంటల నుంచి ఓట్లు లెక్కింపు జరుగుతుంది.

చైర్మెన్ ఎన్నిక...

నూతనంగా ఎన్నికైన 6గురు పాలక వర్గ సభ్యులు, పాత పాలక వర్గ సభ్యులు 9మందితో కలిసి సమావేశం ఏర్పాటు చేసి 14 సెప్టెంబర్ నాడు నూతన మదర్ డెయిరీ చైర్మెన్‌ను ఎన్నుకుంటారు.

నవతెలంగాణ 6
హైదరాబాద్
HMDA
మంగళవారం | ఆగస్టు 27, 2024 | www.navatelangana.com

బాధిత మహిళకు పరామర్శ



నవతెలంగాణ-బొంరాస్‌పేట్
మేడి చెట్టు తండా గ్రామపం చాయతీ పరిధిలోని బోడాబండ తండకు చెందిన మూడవత్ సుశీల బాయ్ భర్త మూడవత్ మోతీయ నాయక్‌కు శ్రీబాలాజీ నర్సింగ్ హెూమ్ తాండూర్ ఆస్పత్రిలో ఊపిరితిత్తుల సంబంధిత ఆపరేషన్ జరిగింది. అదే తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు రాజునాయక్ బాధిత మహిళను పరామర్శించి సుశీల భాయికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయని చండీ గఢ్ రాజ్ భవన్‌లో బీజేపీ కి సాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి మ ర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీజేపీ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు, బైరెడ్డి ప్రభా కర్ రెడ్డి తదితరులున్నారు. **నవతెలంగాణ-దోమ**

నగరవాసుల నుంచి ఇతర రాష్ట్రాల వరకు..

- 'హైడ్రా'కు రోజురోజుకు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-సిటీబ్యూరో
హైడ్రాకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. ఎవరికీ భయపడకుండా దూసుకెళ్తుండడంతో కొద్ది రోజుల్లోనే పొలిటికల్ హీట్ పుట్టించిన హైడ్రాకు సామాన్యుల నుంచి ప్రముఖ రాజకీయ నాయకులు, గ్రామాలు, కాలనీ వాసుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. రాజధానిలో చెరువులు, నాలాలు, పార్కులను ఆక్రమించిన వారిపై హైడ్రా కొరడ ఝులిపిస్తోంది. ఈ క్రమంలో హైడ్రా రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇప్పటి వరకు 18 చోట్ల చేపట్టిన 166 నిర్మాణాలను కూల్చివేసినట్లు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) ప్రభుత్వానికి నివేదించిన విషయం తెలిసిందే. సినీ నటుడు అక్కినేని నాగార్జున, ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు సోదరుడు పల్లం ఆనంద్, మంథని నియోజకవర్గంలో భాజపా తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీల్‌రెడ్డి, చింతల్ భారాస నేత రత్నాకరం సాయిరాజు, కావేరీ సీడ్స్ యజమాని భాస్కరరావు, ప్రో కబడ్డీ జట్టు యజమాని శ్రీనివాస్ భార్య అనుపమకు చెందిన కట్టడాలను కూల్చివేసి అందరి దృష్టిని ఆకర్షించింది.

రాష్ట్రమంతటా విస్తరించాలని విజ్ఞప్తులు
బంజారాహిల్స్ లోటస్ పాండ్ మొదలు, మన్సూరాబాద్, బీఆర్‌కేనగర్, గాజులరామారం, అమీంపేట, మాదాపూర్, గండిపేటలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. అన్ని వర్గాల ప్రజలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా ఏర్పాటుతో ఇబ్బందులు వస్తాయని అందరూ భావించారు. కానీ హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్రమంతటా విస్తారించాలని రేవంత్‌కి ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేస్తున్నారు. అంతేకాకుండా నగరంతోపాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి సైతం మద్దతు లభిస్తోంది. అక్కడ కూడా ఓ హైడ్రా లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న డిమాండ్స్ వస్తున్నాయి. అయితే నగరంలో కొందరు రాజకీయ నాయకులు, వ్యాపారులు, ఆక్రమణ దారులు, బిల్డర్లు హైడ్రాను నియంత్రించాలని భావిస్తున్నారు. సోమవారం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలు సైతం సంచలనంగా మారాయి. కానీ నగరంలో హైడ్రా మాత్రం నాన్ స్టాప్‌గా కూల్చివేతలు నిర్వహిస్తోంది. శేర్లింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది.



ఆ స్కూల్ మాత్రం కూల్చకండి
-ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

హైడ్రాపై మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండ్లగూడలో గల ఫాతిమా ఓవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై స్పందించారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ బ్రదర్స్ స్కూల్ నిర్మించారని హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. ఆ క్రమంలో అక్బరుద్దీన్ కీలక వ్యాఖ్యలు చేశారు.. 'కావాలంటే నాపై మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. ఆ స్కూల్ కూల్చకండి. పేదలకు ఉచిత విద్య అందించేందుకు 12 బిల్డింగులు నిర్మించా, వీటిని కావాలని కొందరు తప్పుగా చూపిస్తున్నారు, గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బుల్లెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడకండి అని' అక్బరుద్దీన్ సూచించారు. అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందోనని అధిక సంఖ్యలో ప్రజలు ఎదురు చూస్తున్నారు.

సెప్టెంబర్ 3న విఖ్యాత నటుడు అక్కినేని శత జయంతి వేడుకలు

నవతెలంగాణ- కల్చరల్
ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ రాగ సప్త స్వరం నిర్వహణలో తిరుమల గ్రూపు సీల్ వెల్ కార్పొరేషన్‌ల సౌజన్యంతో సెప్టెంబర్ 3న శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు సంస్థ నిర్వాహకురాలు వి.ఎస్ రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయ మూర్తి జస్టిస్ రాధారాణి ముఖ్య అతిథిగా పాల్గొనగా తిరుమల గ్రూప్స్ ఛైర్మెన్ నంగనూరి చంద్ర శేఖర్ అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో ఎలక్ట్రానిక్ సామాజిక మాధ్యమ జర్నలిస్టులకు రాగ సప్త స్వరం సంస్థతో ప్రారంభం నుంచి అనుబంధం వున్న ప్రింట్ మీడియా వారికి, ప్రముఖ సాంస్కృతిక సంస్థల వ్యవస్థాపకులుకు వివిధ రంగాల ప్రముఖులుకు పురస్కారాలు ప్రదానం చేస్తామని రాజ్య లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం నాయకురాలు నన్నపనేని రాజకుమారి సభా ప్రారంభం చేయగా బండారు సుబ్బా రావు, వంశీ రామరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీమణి విద్యా వేత్తలు సర్వ మంగళ గౌరీ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. అక్కినేని సినిమాలలోని పాటలను బాల కామేశ్వర రావు ఆమని బృందం ఆలపిస్తారని తెలిపారు.



ఘనంగా బోనాలు



నవతెలంగాణ-కందుకూరు
మండలంలో వివిధ గ్రామాల్లో సోమవారం సా యంత్రం వేళ బోనాల పండుగ ఉత్సవాలు నిర్వహిం చారు. దెబ్బడగూడ, జైతారం, బాచుపల్లి, నేదునూరు, మాన్యగూడా గ్రామాల్లో అది మైసమ్మ మైసమ్మ బోనాల ఉత్స వాలు, పోతురాజుల వేషధారణలతో మహిళలు, యువకులు, ఊరేగింపుగా మహిళలు బోనాలు ఎత్తుకొ ని, డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూనకాలతో ఊరే గింపు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన నైవైద్యాన్ని అమ్మ వార్లకు సమర్పించారు. దెబ్బడగుడ గ్రామం కు రుమ యువజన సం ఘం మహంకాళి బోనాల ఉత్స వాలు నిర్వహించారు.

స్పందించని ఏఈ

నవతెలంగాణ-దోమ
మండల కేంద్రం నుండి పరిగి వెళ్లే ప్రధాన రహదారిలో తిమ్మాయపల్లి ఫారెస్ట్‌లో రోడ్డు పక్కన 11 కేవీ విద్యుత్‌తీగల స్తంభాలు ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మండల ఏఈకి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, ఫోన్ ద్వారా కూడా స్పందించడం లేదని బాటసారులు, గ్రామస్తులు వాపోతున్నారు. మండలం కేంద్రంలో విద్యుత్ కార్యాలయంలో ఏఈ అధికారి ఉన్నట్టా.. లేనట్టా..? పలు గ్రామాల ప్రజలు సందేహంలో ఉన్నారు.

ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి




నవతెలంగాణ- సిటీ డెస్క్
మియాపూర్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. మియాపూర్, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మంగళహారతి, సామూహిక హరేకృష్ణ చాంటింగ్, భాగవతం శ్రావణంతో మహెూత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ నామ సహస్ర వాలి యజ్ఞం, కలస అభిషేకం నిర్వహించారు. వివిధ క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన చిన్నారులకు రేరా ఛైర్మెన్ సత్యనారాయణ బహుమతులు అందచేశారు. కీర్తనలు, భజనలు, నృత్యాలతో వైదికశోభయమనంగా వివిధ కార్యక్రమాలు జరిగాయి. మియాపూర్ ఇస్కాన్ టెంపుల్ ప్రెసిడెంట్ శ్రీరామ దాస, ఎండోమెంట్ అధికారి సోమరాజు, స్థానిక ప్రతినిధులు రవి యాదవ్, దేవేందర్ రావు, రాములు, ఇస్కాన్ మెంబర్స్ గోపరాజు శ్రీనివాస్, దేవిశెట్టి శ్రీనివాస్, ఇస్కాన్ ప్రభుజీలు, మాతాజీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా
'బాలగోకులం' వేడుక చేసిన సంస్కార భారతి

నవతెలంగాణ- సిటీ డెస్క్
'సంస్కార భారతి' సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ సరస్వతీ ఆలయంలో భగవాన్ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా "బాలగోకులం" ను తెలంగాణ సంస్కార భారతి జరుపుకుంది. సంస్కార భారతి ప్రతి ఏడాది నిర్వహించే ఆరు పండుగలలో మూడో పండుగను నిర్వహించడం ద్వారా కృష్ణుడి గొప్పతనాన్ని, అతని జీవితాన్ని భావి తరాలకు తెలుపుతుంది. ఈ రోజు తల్లులు తమ పిల్లలను కృష్ణుడిగా అలంకరించి మురిసి పోవటమే కాదు.. ధర్మం, యోగ, గీత ప్రబోధక స్వరూపంగా కృష్ణుడి గురించి పిల్లలకు తెలిపే అవకాశం కలుగుతుంది. ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శ సారథిగా భగవాన్ శ్రీ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయం. ఈ పండుగ సందర్భంగా ఐదేండ్లలోపు చిన్నారులు శ్రీకృష్ణుడిలా వేషం వేసుకుని వచ్చారు. 5 ఏండ్లు పైబడిన పిల్లలు భగవద్గీత శ్లోకాలను పఠించారు. 10 ఏండ్లు పైబడిన విద్యార్థులు వాటిని పఠించేటప్పుడు శ్లోకాలను అర్థం సైతం చెప్పారు. కృష్ణుడి జీవితంలోని మైలురాళ్ళు నృత్యం, బ్యాలెట్ రూపంలో కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని సంస్కార భారతి తెలంగాణ అధ్యక్షులు పద్మశ్రీ డాక్టర్ కళాకృష్ణ, కూచిపూడి విద్వాంసులు, శ్రీ కెకెవి శర్మ, డాక్టర్ వాడ్రేవు శివాజీ, శ్రీనేష్ ఠాకూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ స్థాయిలో అఖిల భారతీయ సంస్కార భారతి కార్యదర్శి అభిజిత్ గోఖలేజీ హాజరయ్యారు. సంస్కార భారతిలోని అన్ని యూనిట్ల నుంచి 21 మంది విద్యార్థులు ఫైనల్ పోటీల్లో భాగమయ్యారు. వనస్థలిపురం యూనిట్‌చే ఆర్యన్ ఆర్ట్స్ అకాడమీ బాలగోపాలం వారిచే కూచిపూడి కాళీయ నర్తన తిల్లానా చాలా అందంగా ప్రదర్శించబడి ప్రేక్షకుల ప్రశంసలందుకుంది. ఈ పండుగ వేళ అందరూ కృష్ణ చైతన్యాన్ని అనుభవించారు.

అస్తవ్యస్తంగా డ్రయినేజీ వ్యవస్థ



నవతెలంగాణ-రాజేంద్రనగర్
డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్, బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ, ఆప్కో కాలనీ, ఆదర్శనగర్ బస్తీలలో డ్రయి నేజీ నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నాయి. ఈ బస్తీల్లో 6 నెలలకు పైగా డ్రయినేజీని రోడ్లమీద ప్రవహిస్తున్న మైలార్దే వపల్లి డివిజన్ జలమండలి (హెచ్ఎం డబ్ల్యుఎస్) అధికా రులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పలుమార్లు ఈ మురుగు నీరు ప్రవాహంపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపో తున్నారు. ప్రధాన రహదారులపై నిత్యం మురుగునీరు ప్రవహించడంతో స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు, వాహనదారులు దుర్వాసనతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

తెరిచి ఉన్న మాన్యువల్స్
బాబుల్‌రెడ్డి నగర్, బృందావన్ కాలనీ, ఆదర్శనగర్ బస్తీలలో పలు డ్రయినేజీ మ్యాన్యువల్స్ తెరిచి ఉన్నాయి. ప్రధాన రోడ్లపై మ్యానువల్ కవర్స్ లేకపోవడంతో ఎప్పుడు డ్రయినేజీలో పడి ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు భయాందోళన గురవుతున్నారు. ముఖ్యంగా బాబుల్ రెడ్డినగర్ నర్సాబాయ్ కుంట వద్ద సుమారు 10 ఫీట్ల లోతు ఉన్న డ్రయినేజీ వ్యవస్థకు మ్యానువల్ కవర్ లేకపోవడంతో ఎవరైనా అందులో పడితే చనిపోయే ప్రమాదం ఉందని స్థానికులు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇక్కడ మ్యాన్యువల్స్ కవర్స్‌ను ఏర్పాటు చేసి డ్రయినేజీ పొంగకుండా చూడాలని పలుమార్లు స్థానిక ప్రజాప్రతి ని ధులకు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రధాన రహదా రులపై మ్యానువల్ కవర్ లేకపోవడంతో రాత్రి సమయం లో వాహనదారులు అందులో పడి గాయాలపాలైన సం ఘటనలు అనేకం ఉన్నాయి. 3 నెలల క్రితం బాబుల్ రెడ్డి నగర్‌లో డ్రయినేజీ మాన్యువల్‌లో వాహనంతో పాటుపడి సురేష్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి.

పరిశ్రమలోని వ్యర్థ పదార్థాలు
డివిజన్ పరిధిలోని కొన్ని బస్తీల్లో పరిశ్రమంలో నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు డ్రయినేజీ మ్యానువల్‌లో పేరుకుపో యి డ్రయినేజీ మీరు వెళ్లకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా బాబుల్ రెడ్డినగర్, బృందావన్ కాలనీ, ఆప్కో కాలనీలో కం పెనీలోని వ్యర్థపదార్థాలను కాలనీలో ఉన్న డ్రయినేజ్ పైప్‌లైన్ వ్యవస్థకు కలిపారు. దీంతో నిత్యం పరిశ్రమల్లో నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు డ్రయినేజీ మ్యానువల్ నిండి పోతున్నాయి. దీంతో డ్రయినేజీ మురుగునీరు రోడ్లమీద ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా పరిశ్రమంలో నుంచి వచ్చే వ్యర్థపదార్థాలు డ్రయినేజ్ మ్యానువల్‌లో కలవకుండా చూడాల్సిన అధికారులు స్థానికవర్క్ ఇన్‌స్పెక్టర్లు కంపెనీ యాజమాన్యాలు ఇచ్చే డబ్బులకు ఆశపడి చూసీ చూడన ట్లు వ్యవహరించడం వలన ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

స్పందించని జలమండలి అధికారులు
డివిజన్ పరిధిలోని ఎలాంటి మురుగునీటి సమస్య వచ్చినా మైలార్దేవ్‌పల్లి (హెచ్ఎండబ్ల్యుఎస్) జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసిన వారు సకాలంలో స్పందించడం లేదు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులు కేవలం ఆదాయం వ చ్చే మార్గాల వైపే తమ దృష్టి సాధించి పెట్టడంతో సామాన్యులు ఎవరు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అదే పెద్ద కంపెనీలు, వ్యాపార సముదాయాల దగ్గర ఏదైనా ఫిర్యాదు వచ్చిందంటేనే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నారు. తర్వాత అక్కడ కంపెనీ యాజమాన్యం వాణిజ్య సముదాయాలు యజమానులు ఇచ్చే డబ్బులు తీసుకొని వెళ్లిపోతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వర్క్ ఇన్‌స్పె క్టర్లు, మేనేజర్లు పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వారు ఇష్టానుసారంగా పని చేస్తున్నారని స్థాని కులు వాపోతున్నారు.

బిజినెస్

శేఖర్ శర్మ ఐపిఒ నిబంధనల ఉల్లంఘన...!

- పేటీయం షేర్లలో కుదుపు



ముంబయి : పేటీయం ప్రమోటర్, సిఇఒ విజయ్ శేఖర్ శర్మ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు సంబంధించి ప్రమోటర్ క్లాసిఫికేషన్ నిబంధనలు ఉల్లంఘించారని మార్కెట్ రెగ్యులేటర్ సెబీ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. శేఖర్ శర్మతో పాటు మాజీ బోర్డు మెంబర్లకు కూడా ఈ నోటీసులు అందినట్లు మనీకంట్రోల్ ఓ కథనం వెల్లడించింది. దీంతో సోమవారం పేటియం షేర్లు ఓ కుదుపునకు గురైయ్యాయి. ఓ దశలో ఆ సంస్థ షేర్లు 8.8 శాతం పతనమై రూ.505.25కు దిగజారగా.. అనంతరం కొంత కోలుకుని తుదకు 4.48 శాతం నష్టంతో రూ.530 వద్ద ముగిసింది.

మీడియా రిపోర్ట్స్ ప్రకారం.. పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ 2021 నవంబర్‌లో ఐపిఒకు వచ్చినప్పుడు క్లాసిఫికేషన్ నిబంధనలు పాటించలేదు. సెబీకి ఐపిఒ పత్రాలు సమర్పించినప్పుడు విజయ్ శేఖర్ శర్మ ఆ సంస్థ ఉద్యోగిగా కాకుండా ప్రమోటర్‌గా యాజమాన్య నియంత్రణ కలిగి ఉన్నట్లు తెలిపారు. పేటియం వైఖరిని బోర్డు సభ్యులు ఆమోదిస్తున్నారా? లేదా? తెలుపాలంటూ వారికీ సెబీ నోటీసులు జారీ చేసింది. ఐపిఒలో విజయ్‌శేఖర్ శర్మను లార్జ్ షేర్ హోల్డర్ అని పేర్కొన్నారు. సెబీ నిబంధనల ప్రకారం.. ప్రమోటర్లు ఐపిఒ తర్వాత ఉద్యోగి స్టాక్ ఆప్షన్లు అందుకోవడంపై నిషేధం. దీనిపై స్పష్టత ఇవ్వాలని ఎక్స్ఛేంజీలు సైతం వివరణ కోరినట్లు తెలుస్తోంది. 2021లో ఐపిఒకు వెళ్లడానికి ముందే పేటియం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ తన వాటాలో 5 శాతం తన కుటుంబ ట్రస్ట్ విఎస్ఎస్ హోల్డింగ్ ట్రస్ట్‌కు బదిలీ చేశారు. అనంతరం ఆయన వాటా 9.6 శాతానికి తగ్గింది. దీంతో కంపెనీ నిర్వహణ బాధ్యతలు నిర్వహించవచ్చునని పేటియం వర్గాలు తెలిపాయి. 10 శాతం లోపే వాటా గల వాటాదారులు కంపెనీని ప్రొఫెషనల్‌గా మేనేజ్ చేయొచ్చునని తెలుస్తోంది.

2021లో పేటియం ఇష్యూ ధర రూ.2150 కాగా.. 9 శాతం డిస్కౌంట్‌తో రూ.1995 వద్ద షేర్లు లిస్టయ్యాయి. ఆ తర్వాత ఎప్పుడు కూడా ఆ స్థాయికి చేరలేదు. మదుపర్లకు భారీ నష్టాలను మిగిలిచ్చింది. పేటియం తన విలువను పెంచి చూపిందనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు నిబంధనలు ఉల్లంఘించి సరైన డాక్యుమెంట్లు లేకపోయిన వేలాది ఖాతాలు జారీ చేయడంతో పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఇటీవల చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆ సంస్థ షేరు ధర రూ.310 వద్ద కనిష్టాన్ని తాకింది. ఇటీవలే కోలుకుంటున్న పేటియంపై మళ్లీ సెబీ పిడుగు పడింది. సెబీ నోటీసులపై పేటియం స్పందిస్తూ.. ఇదేం కొత్త విషయం కాదని పేర్కొంది. మార్చి 31, జూన్ 30తో ముగిసిన త్రైమాసిక ఫలితాల్లోనూ స్టాక్ ఆప్షన్ వివరాలు వెల్లడించామని పేర్కొంది. సెబీకి కూడా ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నామని తెలిపింది.

ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్

నవతెలంగాణ: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), తెలంగాణ రాష్ట్రంలో తన కుటుంబం నుండి రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను విస్తరించనున్నట్లు సగర్వంగా ప్రకటించింది. ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్లో మొత్తం శ్రేయస్సును నిర్వహించడానికి చాలా కీలకమైన ఏ,డీ,ఈ విటమిన్లు ఉన్నాయి. అయినప్పటికీ, వంట ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమవుతాయని గుర్తించిన బంగే ఇండియా, ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ను కొత్త VitoProtect ఫార్ములాతో ప్రారంభించింది.

ఇక రుణాలు తీసుకోవడం సులభం



న్యూఢిల్లీ : రుణాలు తీసుకోవడాన్ని మరింత సులభతరం చేయనున్నట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఇందుకోసం యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ)ను తీసుకురానున్నట్లు పేర్కొంది. గతేడాదే ఆగస్టు 17న ఫ్రిక్షన్‌లెస్ క్రెడిట్ పేరుతో ప్రారంభించిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలు ఇవ్వడంతో త్వరలో దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేనున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. సోమవారం బెంగళూరులో శక్తికాంత ఓ సమావేశంలో మాట్లాడుతూ.. డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో యుపిఐ ఏవిధమైన పాత్ర పోషిస్తోందో అదే తరహాలో రుణ వితరణలో యుఎల్ఐ కూడా దూసుకుపోనుందన్నారు. భూ రికార్డులు సహా ఇతర ముఖ్యమైన డిజిటల్ ఇన్ఫర్మేషన్ ఆధారంగా యుఎల్ఐ పని చేస్తుందన్నారు. దీంతో రుణ ఆమోద ప్రక్రియ సరళతరం కానుందని తెలిపారు. రుణం పొందేందుకు డాక్యుమెంటేషన్ ప్రక్రియ అవసరం ఉండదన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఖాతాదారుడి సమగ్ర ఆర్థిక వివరాలను ఆర్‌బిఐ సేకరించనుందని తెలుస్తోంది.

అందుబాటు ధరలో సామ్సంగ్ గెలాక్సీ ఏ55, ఏ35

నవతెలంగాణ-హైదరాబాద్: సామ్సంగ్ గెలాక్సీ ఏ55 5 జీ, గెలాక్సీ ఏ35 5జీ స్మార్ట్ ఫోన్లపై గతంలో ఎన్నడూ చూడని ధరను ప్రకటించింది. సర్కిల్ టు సెర్చ్ విత్ గూగుల్ అనే ఏఐ ఫీచర్లతో ఇవి అందుబాటులో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. పరిమిత వ్యవధి ఆఫర్ కింద గెలాక్సీ ఏ55 రూ.33999తో ప్రారంభం వివరాలు కానుండగా, ఏ35 రూ.25999 ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్లు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్, ఏఐ ద్వారా మెరుగు పరచబడిన కెమెరా ఫీచర్లు, సామ్సంగ్ నాక్స్ వాల్ట్, నాలుగు ఓఎస్ అప్ గ్రేడ్లు, ఐదు సంవత్సరాల భద్రతా నవీకరణలతో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్ను కలిగి ఉన్నట్లు సంస్థ తెలిపింది. అదేవిధంగా వివిధ బ్యాంకుల క్రెడిట్కార్డులపై వరుసగా గెలాక్సీ ఏ55పై రూ.6000, ఏ35పై 5000 క్యాష్బ్యాక్ అవకాశంతో పాటు, ఆరునెలల వరకు ఈఎంఐ సదుపాయాన్ని అందుబాటులో ఉంచింది. అదే విధంగా గరిష్టంగా ఏ55పై రూ.6000, ఏ35 రూ.5000 వరకు అప్ గ్రేడ్ బోనస్ కూడా పొందే అవకాశం ఉంది. అయితే క్యాష్బ్యాక్ లేదా అప్ గ్రేడ్ బోనస్లలో ఒక్కదానిని మాత్రమే పొందవచ్చు.

ఫోన్‌పేలో UPIపై క్రెడిట్ లైన్ సౌకర్యం

నవతెలంగాణ-హైదరాబాద్: ఫోన్‌పే కస్టమర్ల సౌలభ్యం కోసం మరో అడుగు ముందుకేసింది. తమ ప్లాట్‌ఫామ్‌లో UPI పేమెంట్లకు క్రెడిట్ లైన్‌ను ఎనేబుల్ చేసుకునే అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చామని ఈ రోజు ప్రకటించింది. తమ బ్యాంక్‌ల నుండి క్రెడిట్ లైన్లు పొందే యూజర్లు ఇకపై వీటిని ఫోన్‌పేలో UPIకి లింక్ చేయవచ్చు. దీంతో మర్చంట్లకు ఎప్పటికప్పుడు సజావుగా పేమెంట్లు చేసేందుకు వీలవుతుంది. ఈ ఫీచర్ వల్ల లక్షలాది మర్చంట్ల వద్ద కస్టమర్లు తాము చేసే కొనుగోళ్లకు సౌకర్యవంతంగా పేమెంట్లు చేయగలరు. అంతేగాక స్వల్పకాలిక క్రెడిట్ సౌలభ్యాన్ని వినియోగించుకుని, వాళ్ల నెలవారీ ఖర్చులను మెరుగ్గా మేనేజ్ చేసుకోగలుగుతారు. అందుకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ యూపీఐ పరిధిని విస్తరించింది.

నెట్‌వర్క్ మెరుగుదలకు విఐ పెట్టుబడులు

నవతెలంగాణ : తెలంగాణలోని తమ వినియోగదారులకు డేటా స్పీడ్, కవరేజ్‌ను పెంచే దిశగా నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చడంపై భారీగా పెట్టుబడులు పెడుతున్నట్లు వొడాఫోన్ ఐడియా (విఐ) తెలిపింది. రాష్ట్రంలోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 4,000 పైచిలుకు సైట్లలో ఎల్‌టిఇ 2500 ఎంహెచ్‌జడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్‌జడ్ నుంచి 20 ఎంహెచ్‌జడ్‌కు అప్‌గ్రేడ్ చేసినట్లు విఐ తెలుగు రాష్ట్రాల బిజినెస్ హెడ్ ఆనంద్ డానీ తెలిపారు.

రన్ ఆఫ్ కచ్ లో తన నైపుణ్యం నిరూపించిన ద ఇంటిలిజెంట్ సీయూవీ, ఎంజి విండ్సర్

నవతెలంగాణ-హైదరాబాద్: జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం- ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ (CUV) గుజరాత్ లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్ లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించింది. భారతదేశపు మొదటి CUV-ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించింది మరియు ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్ లోని 44oCకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించింది.

శిఖం భూములపై 'రియల్' కన్ను

బఫర్‌జోన్‌లో బంగ్లాలు..

- కేసరి సముద్రంలో నిర్మించిన 33 ఇండ్ల గుర్తింపు
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 64 అక్రమణలు
- కోర్టు ఆదేశాలు బేఖాతర్
- హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- రాష్ట్ర వ్యాప్తంగా విస్తరణకు డిమాండ్స్

శిఖం భూములపై కన్నేసిన రియల్ మాఫియా చేయని ఆగడాలంటూ లేవు. ముందుగా కొంత స్థలం కొనుగోలు చేశాక.. క్రమంగా మొత్తం కుంట/చెరువునే మాయం చేస్తున్నారు. మొదట బఫర్‌జోన్ సమీపంలో 500 గజాల జాగాను కొనుగోలు చేస్తారు.. ఆ తర్వాత చెరువులో నీరు నిల్వకుండా తూమును రాత్రిపూట మరోకంట పడకుండా జేసీబీలతో ధ్వంసం చేస్తారు.. చెరువులో నీరు నిల్వకుండా చేసి శిఖం భూమి మొత్తాన్ని ప్లాట్లుగా మార్చుతారు.. మొదట కొనుగోలు చేసిన సర్వే నంబరుకు బై నంబరు వేసి భూములను అమ్మేసి సొమ్ము చేసుకుంటారు. ఇలా చేసిన ప్లాట్ల నిర్మించినవే నాగర్‌కర్నూల్ కేసరి సముద్రం బఫర్‌జోన్‌లో 33 ఇండ్లు. మహబూబ్‌నగర్ పెద్ద చెరువుల కబ్జా చేసి 64, వనపర్తి జిల్లా కేంద్రంలోని తాళ్ల చెరువులో 50 ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాలు, బంగ్లాలు, ఆవాసాలు, బేకరీలు, పాఠశాలలు నిర్మించారు. హైడ్రా ద్వారా హైదరాబాద్‌లో జరుగుతున్న కూల్చివేతల మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేస్తే వేలాది ఎకరాల శిఖం భూములు అన్యాక్రాంతం నుంచి బయటపడతాయని ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి డిమాండ్లు ప్రభుత్వానికి వస్తున్నాయి. వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నాగర్‌కర్నూల్ చెరువు శిఖం 2800 ఎకరాలు ఉంటుంది. స్థిరీకరించని ఆయకట్టు 5వేల ఎకరాలు. సుమారు 3వేల మంది రైతులు భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారు. తాడూరు, మల్కాపూర్, ఎండబెట్ల, పుల్జాల, తాళ్లపల్లి, నడిగడ్డ, కార్వంగ, జమిస్తాపూర్, గగ్గలపల్లి గ్రామాల్లో ఈ సాగు భూములున్నాయి. చెరువు స్థలం ఆక్రమణకు గురవడం వల్ల నీరు నిల్వ ఉండటం లేదు. దాంతో ఆయకట్టు సాగుకు నీరందడం లేదు. కేసరి సముద్రంలో శిఖం భూముల్లో 33 ఆవాసాలు నిర్మించుకున్నట్టు అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. ఇందులో ప్రధానంగా ఎండబెట్ల గ్రామ సమీపాన బఫర్‌జోన్‌లో విల్లాను నిర్మించారు.. దీనికి రూ.50 కోట్లకు పైగానే ఖర్చు చేశారు. ఇక్కడ స్విమింగ్‌పూల్, పార్కింగ్‌తో పాటు రహస్య కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయనే విమర్శలున్నాయి. వర్షాకాలంలో విల్లా చుట్టూ నీరు చేరుతుంది. అయితే, నీరు విల్లా సమీపానికి రాకుండా ఇనుప రాడ్లతో చుట్టూ సిమెంటు ప్రహరీ నిర్మించుకున్నారు. వరద ఎంత వచ్చినా.. ఇంటి వరకు చేరకుండా మట్టిపోశారు. దాంతోపాటు అలుగు తగ్గిస్తే శాశ్వతంగా నీటి సమస్య ఉండదని రాత్రిపూట జేసీబీలతో ఉయ్యాలవాడ దగ్గర ఉన్న అలుగును ధ్వంసం చేశారు. ఇలా ఎకరాల కొద్దీ శిఖం భూములను ఆక్రమించుకోవడం వల్ల చెరువులో నీరు నిల్వకుండా బయటికి పారి డిండిలో కలుస్తోంది. కేసరి సముద్రంలోని నిర్మాణాలపై కొందరు గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో బఫర్‌జోన్‌లో ఉన్న నిర్మాణాలను మొత్తం కూల్చాలని ట్రిబ్యునల్ అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. అయితే, నిర్మాణాల కూల్చివేతను ఆపడానికి కొందరు రియల్ వ్యాపారులు సామాన్య ప్రజానీకం చేత హైకోర్టులో కేసు వేయించారు. ఆక్రమణల వెనక మాజీ ఎమ్మెల్యే హస్తం ఉందన్న ఆరోపణలున్నాయి.

మహబూబ్‌నగర్ పెద్దచెరువు 96 ఎకరాల శిఖం ఉండగా.. ఇప్పుడు 50 ఎకరాలకు కుంచించుకపోయింది. నీరు బయటకు వెళ్లే కాల్వలు, అలుగులు పారే తూములు కబ్జాకు గురయ్యాయి. ఈ కారణంగా భారీ వర్షాలు వస్తే పట్టణానికి మునక తప్పదు. నెక్లెస్ పేరుతో మరో కట్ట నిర్మాణం చేయడంతో చెరువు విస్తీర్ణం మరింత తగ్గిపోయింది. ఫిర్యాదులు వచ్చినప్పుడల్లా అధికారులు హడావుడి చేసి నివేదికల పేరిట కాలయాపన చేస్తున్నారు. సర్వే నెంబరు 67లో ఉన్న చెరువు నేడు క్రమంగా కనుమరుగు అవుతోంది. చెరువు నుంచి వరద వచ్చి సమీపంలోని ఇండ్లను ముంచెత్తుతోంది. బఫర్‌జోన్‌లో 64 అక్రమ నిర్మాణాలు ఉన్నట్టు అధికారులు నివేదికలు ఇచ్చినా.. మున్సిపల్ అధికారులు కూల్చేయాలంటున్నా.. పైఅధికారుల నుంచి స్పందన రావడం లేదన్న విమర్శలున్నాయి. కొందరు పెద్ద రియల్ మాఫియాకు చెందిన వారు బడానాయకుల చుట్టూ తిరుగుతూ నిర్మాణాలను కాపాడుకుంటున్నారు. ఇటీవల సుందరీకరణ పేరుతో ఆక్రమణలు సక్రమం చేసుకుంటున్నారు. ఇప్పటికీ కొందరు మట్టి, ఇసుక, సిమెంటుతో పాటు ఇండ్లను కూల్చిన మన్ను తెచ్చి చెరువులో పోసి ప్లాట్లుగా మార్చుకుంటున్నారు. ఇదంతా చూస్తూ అధికారులు నోరు మెదపడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు శిఖం భూములను కాపాడాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నేతలు కోరుతున్నారు.

ఆక్రమణదారులను నియంత్రించాలి

మహబూబ్‌నగర్ పెద్దచెరువు నామ రూపాలు లేకుండా పోయింది. పెద్దచెరువును ట్యాంకుబండ్ చేయడం మంచిదే అయినా.. ఆక్రమణలపై దృష్టి పెట్టలేదు. ఒకవైపు సుందరీకరణ పనులు జరుగుతుండగానే.. మరో వైపు ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రకృతి విపత్తులకు కారణమవుతున్న అక్రమ కట్టడాలను కూల్చేయాలి. ముఖ్యంగా రియల్ మాఫియా అక్రమాలను కట్టడి చేయడం ద్వారానే ప్రకృతి వైపరీత్యాలను అరికట్టవచ్చు.

ఎ. రాములు, సీపీఐ(ఎం)
జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఉక్రెయిన్ ఇంధన సదుపాయాలపై

రష్యా క్షిపణి దాడులు



మాస్కో : రష్యా సరిహద్దుల్లో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిన మాస్కో ఎదురు దాడికి దిగింది. సోమవారం ఉక్రెయిన్ గ్రిడ్‌పై క్షిపణులు, డ్రోన్లతో దాడులను ఉధృతం చేసింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తో సహా డ్నిప్రో, క్రోపివ్నిట్స్కీ, విన్నిట్సియా, క్రివీ రిహ్, ఖార్కివ్ వంటి నగరాలపై దాడులను రష్యా కొనసాగించింది. ఉక్రెయిన్‌కు చెందిన కీలకమైన ఇంధన మౌలిక సదుపాయాలపై దాడిని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. కచ్చితమైన, దీర్ఘ శ్రేణి ఆయుధాలతో ఈ దాడిని ప్రారంభించినట్లు తెలిపింది. నిర్దేశించిన అన్ని లక్ష్యాలను ఛేదించినట్లు తెలిపింది. గత 24 గంటల్లో రెండు ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ స్టేషన్లు, నాలుగు ఫీల్డ్ మందుగుండు డిపోలు ధ్వంసమైనట్లు తెలిపింది. అలాగే, గత కొన్ని రోజులుగా జరిపిన దాడుల్లో ఉక్రెయిన్‌కు చెందిన 90 మంది సైనికులు మృతి చెందినట్లు తెలిపింది. ఉక్రెయిన్‌కు చెందిన పలు సైనిక బృందాలపై ఈ దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దాదాపు 100 క్షిపణులు, 100 డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు జెలెన్స్కీ తెలిపారు. తాజా ఘర్షణల్లో రష్యా చేసిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా తెలిపారు. అలాగే ఈ దాడి వలన ఉక్రెయిన్ ఇంధన రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. అయితే ప్రస్తుతం సౌకర్యాలను పునరుద్ధరిస్తున్నట్లు చెప్పారు.

కాలుష్యపు కోరల్లో నగరాలు

- 2030 నాటికి 76 భారతీయ నగరాల్లో భారీగా వాయు కాలుష్యం..
- సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ అధ్యయనం

న్యూయార్క్ : దేశంలోని 76 నగరాల్లో వాయు కాలుష్యంపై సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) కీలక అధ్యయనం నిర్వహించింది. ఇందులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ నిర్దేశించిన లక్ష్యాల్లో కొన్ని నగరాలు మాత్రమే రాబోయే కాలంలో టార్గెట్‌ను అందుకునే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. 2019లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. జాతీయ నాణ్యత ప్రమాణాలకనుగుణంగా లేని 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడమే దీని లక్ష్యం. 2030 నాటికి కేవలం ఎనిమిది నగరాలు మాత్రమే ఉద్గారాలను 40శాతం తగ్గించగలవని రెండున్నరేండ్ల పాటు నిర్వహించి అధ్యయనంలో తేలింది. అంతేకాదు 2019తో పోలిస్తే 2030 నాటికి ఆయా నగరాల్లో ఉద్గారాలు 11 నుంచి 45శాతం వరకు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా నగరాల్లో గాలి నాణ్యత పీఎం 10, పీఎం 2.5, ఎస్‌ఓ2, ఎన్‌ఓ ఎక్స్ అనే నాలుగు నిర్దిష్ట కాలుష్య కారకాలను దృష్టిలో పెట్టుకొని అధ్యయనం నిర్వహించారు.

పేదలను ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దు

నవతెలంగాణ - హైదరాబాద్

వరంగల్ దేశాయిపేటలోని 13వ డివిజన్‌లో బీపీఎల్ పథకం కింద పేదలకు ఇచ్చిన పట్టా భూముల్లో కట్టిన ఇండ్లను ఖాళీ చేయించరాదని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది. చట్ట ప్రకారం ఆ స్థలాల విషయంలో నిర్ణయం తీసుకునే వరకు పేదలను వారి ఇండ్ల నుంచి ఖాళీ చేయించొద్దని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ను ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వినోద్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం 2007-2023 మధ్యకాలంలో పేదలకు పట్టాలు ఇస్తే అందులో ఇండ్లు కట్టుకున్నారనీ, ఇప్పుడు అవి చెరువుల శిఖం భూమిలో ఉన్నాయనో, బఫర్ జోన్‌లో ఉన్నాయనో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయనో చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం సబబు కాదన్నారు. ఒకరు పట్టాలు ఇవ్వడం, మరొక శాఖ కూల్చివేస్తామనడం సముచితంగా లేదన్నారు. బీపీఎల్ పథకం కింద రెవెన్యూ అధికారులు 2007-2023 మధ్య కాలంలో పేదలకు 30 నుంచి 60 గజాల జాగాలకు పట్టాలిచ్చారని పిటిషనర్ల తరపున వాదన వినిపించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ అంశాలపై సర్వే కూడా లేకుండా తమకు నోటీసులు ఇచ్చారన్నారు. ప్రతివాదులకు నోటీసులు ఇచ్చిన న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు.

ఇదే తరహాలో వరంగల్ కార్పొరేషన్‌లోని చిన్నవాడపల్లి నిర్మాణాలపై ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ పెద్ద సంఖ్యలో దాఖలైన పిటిషన్లను మరో న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ విచారించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయంటూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జులై 25న ఇచ్చిన నోటీసులను పలువురు సవాలు చేశారు. పిటిషనర్లు ఇంటి పన్ను, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారనీ, ఇప్పుడు అధికారులు వచ్చి ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని చెప్పి కూల్చివేస్తామని నోటీసులు ఇవ్వడం అన్యాయమని పిటిషనర్ల వాదన. వాదనలను విన్న తర్వాత న్యాయమూర్తి, పేదల గుడిసెలను కూల్చరాదని వరంగల్ కార్పొరేషన్‌ను ఆదేశించారు. చిన్న వడ్డేపల్లి చెరువు శిఖం పరిధిలో పిటిషనర్లు ఉన్నారని భావిస్తే వారికి చట్ట ప్రకారం నోటీసులు ఇచ్చి వాళ్ల వాదనలు వినాలనీ, ఆపై చర్యలు చట్ట నిబంధనలకు లోబడి ఉండాలని కార్పొరేషన్‌కు ఆదేశించారు. విచారణను ముగిస్తున్నట్టు ప్రకటించారు.

నేడు కోటగుళ్లలో గవర్నర్ పర్యటన

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను నేడు (మంగళవారం) తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 3గంటల నుంచి 4గంటల వరకు ములుగు జిల్లా రామప్ప, జయశంకర్ జిల్లా గణపురం మండలం కోటగుళ్లలో గవర్నర్ పర్యటన కొనసాగనుంది. గవర్నర్ పర్యటనను పురస్కరించుకొని అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గవర్నర్ రాక సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. సోమవారం భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్‌రావు ఆధ్వర్యంలో చిట్యాల సీఐ డి. మల్లేష్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కోటగుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గవర్నర్ కోటగుళ్ల పర్యటన సందర్భంగా ఇద్దరు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలతో సుమారు 150మంది సివిల్ స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఆలయ ప్రవేశ ద్వారం వద్ద ఇతర వాహనాలను నిలిపివేయడం జరుగుతుందని గవర్నర్ పర్యటన ప్రొటోకాల్ ప్రకారం కొనసాగుతుందని గర్భాలయంలోకి ఎవరికీ అనుమతి ఉండదని, మీడియాకు అనుమతి లేదని తెలిపారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కోటగుళ్లలో పారిశుధ్య పనులు 3 రోజులుగా కొనసాగుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేయడంతో పాటు ట్రాన్స్‌కో ఏఈ వెంకటరమణ ఆధ్వర్యంలో చెట్లను తొలగిస్తున్నారు. డీఎల్‌పీఓ వీరభద్రం ఆధ్వర్యంలో పనులు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళీధర్‌రావు, ఎంపీడీఓ భాస్కర్, కార్యదర్శులు హరిచంద్ర రెడ్డి, విజేందర్, హేమంత్, రాకేష్, ఏపీవో రాజు, టీఏలు నవ్య, రాజశ్రీ శ్రావణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, చెన్నూరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులను ఆలయంలోకి రానివ్వని బీసీ కులస్తులు



నవతెలంగాణ-మర్కుక్

- శివారు వెంకటాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి..
- గ్రామాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ
- తమకు న్యాయం చేయాలని పోలీసులతో బాధితుల మొర

కాలం మారుతోంది.. అభివృద్ధిలో దేశం ముందుకు సాగుతోంది.. అయినా దళితుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. ఇప్పటికీ కొన్ని చోట్ల దళితుల ఆలయ ప్రవేశాలను అడ్డుకుంటున్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తూ వివక్ష చూపిస్తున్నారు. ఇలాంటి ఘటనే సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది. దుర్గమ్మకు, గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు దళితులు ఆలయానికి వచ్చారు. వారిని ఆలయంలోకి వెళ్లనివ్వ కుండా బీసీ కులస్తులు అడ్డుకున్నారు.

శివారు వెంకటాపూర్ గ్రామంలో దుర్గమ్మ గుడిని నూతనంగా నిర్మించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలోని దళితులు దుర్గమ్మకు బోనాలు సమర్పించేందుకు రాగా, కొంత మంది బీసీ కులస్తులు అడ్డుకున్నారు. దుర్గమ్మ బోనాలు తీయొద్దని,గుళ్ళోకి ప్రవేశం లేదని రావొద్దని అన్నారు. దాంతో వారు మర్కుక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్ సోమవారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని కులస్తుల ప్రజలు సమన్వయంతో ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ దేవతలకు కులాలతో సంబంధం లేకుండా అందరూ బోనాలు తీయొచ్చని, ఎవరైనా అడ్డుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, అంటరానితనం పాటిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, అందరూ శాంతియుతంగా, అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని సూచించారు. గ్రామస్తులకు మంగళవారం మరోసారి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు.. తమకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకున్నారు.

రికార్డు స్థాయిలో 9.31 మిలియన్ సందర్శకులను స్వాగతించిన దుబాయ్

నవతెలంగాణ-హైదరాబాద్: దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం (డీఈటీ) ప్రచురించిన డేటా ప్రకారం, జనవరి నుండి జూన్ 2024 వరకు 9.31 మిలియన్ల మంది అంతర్జాతీయ సందర్శకులను దుబాయ్ స్వాగతించింది. 2023 మొదటి అర్ధభాగంలో వచ్చిన 8.55 మిలియన్ల పర్యాటకుల కంటే ఇది 9శాతం ఎక్కువ. 2023లో దుబాయ్ ను మొత్తం మీద 17.15 మిలియన్ల అంతర్జాతీయ యాత్రికులు సందర్శించారు. 2024లో అంతకు మించిన సంఖ్యలో సందర్శకులు రానున్నారని అంచనా. ఈసందర్భంగా దుబాయ్ కార్పోరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ (డీసీటీసీఎం) సీఈఓ ఇస్సామ్ కాజిమ్ మాట్లాడుతూ... వినూత్నమైన, విలక్షణమైన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అనుభవాలు, ఆకర్షణలతో మరింత ఉన్నత ప్రమాణాలను అభివృద్ధి చేయటం ద్వారా దుబాయ్ పర్యాటకులను ఆకర్షించటంలో ముందంజలో ఉందన్నారు. దుబాయ్ తప్పనిసరిగా సందర్శించాల్సిన గమ్యస్థానంగా నిలపడానికి ప్రభుత్వ, ప్రయివేట్ రంగాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.

రష్యా దాడులతో ఉక్రెయిన్ అంతటా బ్లాక్‌అవుట్

మాస్కో : ఫక్రెయిన్ అంతటా పారిశ్రామిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున దీర్ఘ-శ్రేణి రష్యా వైమానిక దాడి ప్రారంభించింది. ప్రతిస్పందనగా రష్యాపై దాడులు కొనసాగిస్తానని కీవ్ ప్రతిజ్ఞ చేసింది. ఉక్రేనియన్ వైమానిక రక్షణ దళాల ప్రకారం, వివిధ రకాల డ్రోన్లు, క్షిపణులతో దాడి సోమవారం తెల్లవారుజామున ప్రారంభించబడింది. రష్యా సైన్యం ఆ రోజు తర్వాత ఆపరేషన్‌ను ధవీకరించింది. ఇది అన్ని ఉద్దేశించిన లక్ష్యాలను ఛేదించిందని నివేదించింది. రష్యా దేశవ్యాప్తంగా ఉన్న క్లిష్టమైన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటోంది. జాపోరోజీ ప్రాంతంలోని కీవ్-నియంత్రిత భాగాన్ని నిర్వహించే ఇవాన్ ఫెడోరోవ్ టెలిగ్రామ్‌లో పేర్కొన్నాడు. అత్యవసర షట్‌డౌన్‌ల కారణంగా బ్లాక్‌అవుట్‌లు సాధ్యమే. కీవ్‌లో మేయర్ విటాలి క్లిట్‌ష్కో ఉక్రేనియన్ రాజధానిలో విద్యుత్ సరఫరాకు అంతరాయాల గురించి, జాతీయ గ్రిడ్‌తో ఉన్న సమస్యల గురించి ప్రకటించాడు. ఇంధన మంత్రి జర్మన్ గలుష్చెంకో పరిస్థితిని కష్టతరమైనదిగా వర్ణించాడు.

గ్రిడ్ ఆపరేటర్ దానిని ఎదుర్కోవటానికి అత్యవసర బ్లాక్‌అవుట్లను అనివార్యం చేసిందని ధవీకరించాడు. ఇంతలో, ప్రధాన మంత్రి డెనిస్ ష్మిగల్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌లోని 15 ప్రాంతాలను రష్యా దాడులు ప్రభావితం చేశాయని, రష్యా లోపల లోతైన దాడులకు కీవ్ తమ ఆయుధాలను ఉపయోగించటానికి అనుమతి ఇవ్వాల్సిందిగా పాశ్చాత్య ఆయుధ దాతలను కోరాడు. రష్యా చమురు శుద్ధి కర్మాగారాలు, నిల్వ డిపోలకు వ్యతిరేకంగా డ్రోన్ దాడులకు కీవ్ చేసిన ప్రచారానికి ప్రతిస్పందిస్తూ వసంతకాలంలో మాస్కో ఉక్రేనియన్ పవర్ ప్లాంట్లపై దాడి చేయడం ప్రారంభించింది. ఉక్రేనియన్ ఆయుధ ఉత్పత్తిని, ఫ్రంట్‌లైన్‌లో కొత్త దళాలను మోహరించే సామర్థ్యాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. సోమవారం విజయవంతమైన హిట్‌లను ఉక్రేనియన్ అధికారులు ధవీకరించారు. లుట్స్క్ మేయర్ అయిన ఇగోర్ పోలిష్‌చుక్, మౌలిక సదుపాయాల లక్ష్యానికి నష్టాన్నినివేదించాడు. పోల్టావా రీజియన్ అధిపతి ఫిలిప్ ప్రోనిన్ కూడా విద్యుత్ సరఫరాలో అత్యవసర అంతరాయాన్ని ధవీకరించాడు. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ చీఫ్-ఆఫ్-స్టాఫ్ ఆండ్రీ యెర్మాక్ ప్రతీకారం తీర్చుకుంటామని బెదిరించాడు. ఆదివారం రాత్రి కీవ్ రష్యాలోని సరాటోవ్, ఎంగెల్స్ నగరాలపై సుదూర దాడులను ప్రారంభించింది. యారోస్లావల్ ప్రాంతంలో చమురు శుద్ధి కర్మాగారానికి చేరుకోవడానికి ప్రయత్నిస్తున్న ఉక్రేనియన్ డ్రోన్ కూడా అడ్డగించబడిందని గవర్నర్ మిఖాయిల్ యెవ్రేవ్ చెప్పాడు. ఉక్రేనియన్ డ్రోన్‌లు దేశంలోని వివిధ ప్రాంతాలలో 20కి పైగా అడ్డగించబడ్డాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ సోమవారం ఉదయం ప్రకటించింది. ఈ నెల ప్రారంభంలో, ఉక్రెయిన్ రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున సరిహద్దు చొరబాట్లను ప్రారంభించింది. ఆ చొరబాటు సమర్థవంతంగా నిలిపివేయబడిందని మాస్కోలోని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. కీవ్ దళాలు ఇప్పటికీ ఈ ప్రాంతంలో భూభాగాన్ని ఆక్రమించుకున్నప్పటికీ వారంతటా భారీ ప్రాణనష్టాన్ని ఎదుర్కొంటున్నారు.



రెండు ఆవిష్కరణలు ప్రకటించిన బంధన్ బ్యాంక్

నవతెలంగాణ-హైదరాబాద్: వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంధన్ బ్యాంక్ మహిళల కోసం అవని పేరిట ప్రత్యేక సేవింగ్స్ ఖాతాను ఆవిష్కరించింది. అలాగే ఎంటర్ ప్రైజ్వ్యాప్తంగా వినూత్న మైన బంధన్ బ్యాంక్ డిలైట్స్ లాయల్టీ ప్రోగ్రాంను కూడా బ్యాంకు ఆవిష్కరించింది. ఈ ప్రోగ్రాం కింద కస్టమర్లు, డిలైట్ పాయింట్స్ పేరిట రివార్డ్ పాయింట్లను పొందవచ్చు. అలా పోగుపడిన డిలైట్ పాయింట్లను తమ కొనుగోళ్ల కోసం ఉపయోగించుకోవచ్చు. ప్రత్యేక ఆఫర్లను కూడా ఆస్వాదించవచ్చు. ఈసందర్భంగా బంధన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మధ్యంతర) రతన్ కేశ్ మాట్లాడుతూ.... బంధన్ బ్యాంక్ ఒక యూనివర్సల్ బ్యాంక్గా మారి తొమ్మిదేళ్లవు తోందన్నారు. ఈ వ్యవధిలో వివిధ వర్గాల కస్టమర్ల అవసరాలను తీర్చేలా తమ ప్రోడ కుల శ్రేణిని పటిష్టపర్చుకున్నామన్నారు.